నవతెలంగాణ

నల్లగొండ

1

శుక్రవారం | అక్టోబర్ 25, 2024 | www.navatelangana.com

వీధుల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యం

- మున్సిపల్ చైర్మెన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-నకిరేకల్

పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని మునిసిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం నకిరేకల్ పట్టణంలో పారిశుధ్య కార్మికులు విధి నిర్వహణలో ఉండగా వారిని కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ...విధి నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానన్నారు. కార్మికులు తమ విధులను పకడ్బందీగా నిర్వహిస్తే మునిసిపల్ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం 15వ వార్డులో స్థానిక కౌన్సిలర్ యాసారపు లక్ష్మీ వెంకన్నతో కలిసి వార్డులో పర్యటించారు. వీధి దీపాల ఏర్పాట్లను పర్యవేక్షించి అక్కడ మహిళలతో మాట్లాడారు. సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు వారి వెంట పారిశుధ్య కార్మికులు, స్థానిక నాయకులు ఉన్నారు.

ఐక్యరాజ్య సమితి బాధ్యత గురుతరమైంది

- డా.బెల్లి యాదయ్య

నవతెలంగాణ-నకిరేకల్

ప్రపంచ దేశాల మధ్య శాంతిసామరస్యాలను కాపాడి, సరిహద్దు తగాదాలు పరిష్కరిస్తూ విశ్వ ప్రభుత్వంగా దేశాలన్నిటినీ సుస్థిరాభివృద్ధి దిశగా నడిపే గొప్ప సంస్థగా ఐక్యరాజ్య సమితిది గురుతర బాధ్యత అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బెల్లి యాదయ్య అన్నారు. గురువారం ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు ప్రపంచ యుద్ధాలలో తీవ్ర విధ్వంసం చవిచూసిన ఫలితంగా ప్రపంచ దేశాలన్నీ ఐక్య సంఘటనగా ఉండేందుకు శాంతి స్థాపన లక్ష్యంతో ఏర్పడిన ఐక్యరాయ సమితి ఆవిర్భావం తర్వాత మరో ప్రపంచ యుద్ధం జరగకుండా వ్యవహరించిందన్నారువ్యాసరచన పోటీలో ఉత్తమ వ్యాస రచయితలుగా ఎంపికైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, నాగు, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, హరిత, శంకర్, నరసింహ చారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్, సతీష్ పాల్గొన్నారు.

వరుస వర్షాలతో నేలకొరిగిన వరి

- భారీగా పంట నష్టం ● ఆందోళనలో అన్నదాత

నవతెలంగాణ- వేములపల్లి

గతేదాడి అనావృష్టి తో పంటలు పండక కరువుతో అల్లాడిన అన్నదాతకు ఖరీఫ్ పంట... కష్టాలను కడతేరుస్తుందని ఆశించారు. వరుస వర్షాలతో నిరాశ మిగిల్చింది.

ఆరుగాలం కష్టించి సాగుచేసిన వరి పంట చేతికి అందే దశలో వర్షాలకు నేలకొరిగి తీవ్ర నష్టం మిగిల్చింది. మండలంలోని గ్రామాల్లో బోరు, బావుల కింద ముందస్తుగా రైతులు సన్నధాన్యాన్ని సాగు చేశారు. కొన్ని వరి పైర్లు గింజ పాలు పోసుకునే దశలో ఉండగా మరికొన్ని కోత దశకు చేరుకున్నాయి. ఇటీవల వరుసగా వర్షాలు రావడంతో పంటలు నేలకొరిగిపోయాయి. మండలంలోని శెట్టిపాలెం, మొల్కపట్నం, వేములపల్లి, తిమ్మారెడ్డి గూడెం, రావులపెంట, సల్కునూరు, కామేపల్లి, ఆమనగల్లు గ్రామాలలో వరి పంట దెబ్బతింది. మండలంలో సుమారు 20,000 ఎకరాలకు పైగా వరి సాగు చేశారు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు సుమారు 6000 ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లింది. ఎకరాకు 25 నుండి 30 వేలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంట కళ్ల ఎదుట దెబ్బతిని



నష్టపోవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. గత సంవత్సరం పంటలు లేక అప్పులో పాలైన అన్నదాతను ఖరీఫ్ లో గట్టెక్కుదాం అనుకుంటే అకాల వర్షం నిండా ముంచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారులు నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

పెరిగిన ఖర్చులు, తగ్గిన దిగుబడి

వర్షాలతో దెబ్బతిన్న పంటల వల్ల దిగుబడి తగ్గి, ఖర్చులు పెరిగాయని రైతులు వా పోతున్నారు. నేలకొరిగిన పంటల వల్ల ధాన్యం రాలిపోయి, రంగు మారుతుందన్నారు. కోత మిషన్ ఖర్చులు సైతం పెరిగాయన్నారు. గంట సమయంలో కోసే ఎకరం వరి పైరు రెండు గంటలకు పైగా సమయం పడుతుందన్నారు.గంటకు 3500 చొప్పున కోత మిషన్ ఖర్చు 7000 దాటుతుందన్నారు. పెట్టుబడులు కూడా వెళ్లక అప్పుల పాలయ్యే పరిస్థితి నెలకొంది అన్నారు. ప్రభుత్వం రైతులని ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి: తుమ్మల గంగరాజు, రావులపెంట.

ఐదు ఎకరాల వరి సాగు చేశాను. ఎకరాకు 30 వేల ఖర్చు అయింది 20 రోజుల్లో పొలం కోతకు రానుంది. వర్షాలతో నాలుగు ఎకరాల పొలం దెబ్బతిన్నది. పెట్టుబడి వెళ్లటం కష్టంగా ఉంది. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.

ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ- చండూరు



ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గట్టుపల్ మండల కేంద్రంలో ఆ పార్టీ మండల మహాసభ చాపల మారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందుప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజా సమస్యల పరిష్కారానికి మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను అమలు పరచడంలో జాప్యం చేస్తున్నదన్నారు. ఫార్మా కంపెనీ రద్దు చేసేంతవరకు పోరాటం కొనసాగుతుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. దేశంలోని మతోన్మాదం పెరిగిపోతుందని, ప్రజాస్వామ్యం కు పెను ప్రమాదమని, రాజ్యాంగ పరిరక్షణ కోసం నేటి యువత ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారని, దేశంలో ప్రధాని మోడీ ఎన్నికలపై తెచ్చిన నూతన విధానం నూతన జమిలివిధానం ఒకే దేశం ఒకే ఎన్నికల పేరుతో మోడీ ప్రభుత్వం చేస్తున్న జమిలి విధానానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉన్న చర్లగూడెం కిషరాంపల్లి రిజర్వాయర్లకు అధిక నిధులు కేటాయించి డిపిఆర్ ఆమోదం తెలిపి పర్యావరణం పరిమిషన్లు తీసుకోవాలని, ఈ ప్రాంతంలో లక్ష ఎకరాలకు సాగులోకి వస్తే అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి చాపల మారయ్య, మండల కార్యదర్శి లు కర్నాటి మల్లేశం, ఏర్పుల యాదయ్య జేరిపోతుల ధనుంజయ, బొట్ట శివకుమార్, కర్నాటి సుధాకర్, గొడ్డలి శ్రీను, అచ్చిని శ్రీనివాస్ , శ్రీశైలం, గోపాల్ రెడ్డి, ఖమ్మం రాములు, పెద్దగుని నరసింహ, టేకుమేట్ల కృష్ణ, కక్కనూరి నగేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు లింగస్వామి, బుచ్చిరెడ్డి, సాయిలు, యాదయ్య భిక్షం తదితరులు పాల్గొన్నారు.

26న స్నేహ పరిమళం పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ గ్రామ నామాల పరిశోధకుడు డాక్టర్ మండల స్వామి సంస్మరణ సభ ఈనెల 26న నలగొండలోని యూటీఎఫ్ భవన్‌లో జరుగుతుందని ఈ సందర్భంగా సంస్మరణ సంచిక స్నేహ పరిమళం పుస్తకాన్ని శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆవిష్కరించనున్నారని సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ ఆనంద్ ,కార్యదర్శి సాగర్ల సత్తయ్య లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ,డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య హాజరు కానున్నారని పేర్కొన్నారు.

కుతాటి ముత్తమ్మ చిత్ర పటానికి నివాళి

నవతెలంగాణ -పెద్దవూర

మండల కేంద్రంలోనిమల్లిఖార్జున్ పంక్షన్ హాల్ నందు గురువారం బట్టుగూడెం గ్రామ వాస్తవ్యులు పెద్దవూర మాజీ సర్పంచ్ కుతాటి అర్జున్,కుతాటి భానుశ్రీ దేశ్ కుమార్ మాతృమూర్తి కుతాటి ముత్తమ్మ దశ దిన కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి హాజరై చిత్రం పటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్నూ అనురాధ సుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,సీనియర్ నాయకులు రమావత్ రవి నాయక్,రాష్ట్ర యస్సి,యస్టి యువజన సంఘాల అధ్యక్షుడు రుద్రక్షి నరసింహ,పులిచెర్ల మాజీ యంపిటిసి లక్ష్మణ్, పులిచర్ల మాజీ ఉప సర్పంచ్ చిరంజీవి,కేవిబిఆర్ యువజన సంఘం నాయకులు ఉదయ్,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మార్కెట్ కమిటీ చైర్మెన్

మండలంలోని బట్టుగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుతాటి అర్జున్ తల్లి ముత్తమ్మ అనారోగ్యంగత కొద్దీరోజుల క్రితం మృతి చెందారు. గురువారం మండల కేంద్రంలోని మల్లిఖార్జున ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన దశదినకర్మ కార్యక్రమానికి హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి హాజరై ముత్తమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ లక్ష్మయ్య, కోట అంజయ్య, వదిరెడ్డి వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి రామావత్ పాండు,అంజిబాబు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

నవ తెలంగాణ- నాంపల్లి

మండలంలోని గట్లమల్లెపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ, జింకల సత్యనారాయణ, సైదులు, శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా హెల్త్ క్యాంపు

నవతెలంగాణ-చింతపల్లి

నేడు ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ యువజన నాయకులు చాట్ల కిషన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రసీద్ హాస్పిటల్ వారి సౌజన్యలో ఉచిత మెగా హెల్త్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాంపుకు ముఖ్య అతిథులుగా ఎంపీ రఘువీర్‌రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలనాయక్ క్యాంపును ప్రారంభిస్తారన్నారు. చింతపల్లి మండలంలోని 39 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. డెంటిస్ట్, ఆర్థోపెటిక్, న్యూరో ఫిజీషియన్, జనరల్ ఫిజీషియన్, గైనా కాలజిస్ట్, జనరల్ సర్జన్, గ్యాస్ ఆటో డెంటాలజిస్ట్, తదితర సంబంధిత డాక్టర్లు వస్తారని తెలిపారు.

స్థాయిని మరిచి విమర్శిస్తే సహించేది లేదు

- మంత్రిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి
- డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిన తర్వాత ఆ పార్టీ మాజీ నేతలు మతిస్థిమితం కోల్పోయి సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా దోచుకొని దాచుకున్నారని విమర్శించారు. అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రాజెక్టుల పేరుతో కోట్లు దండుకున్నారని ఆరోపించారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మంత్రి కోమటిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గాదరి కిషోర్ బతుకేంటో అందరికీ తెలుసని అన్నారు. గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తన్ని తరిమి కొట్టినా కేటీఆర్, కేసీఆర్ మెప్పుకోసం మంత్రులపై స్థాయి మరిచి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నాడని మండిపడ్డారు. పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గంలో సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించి జరుగుతున్న సంఘటనలు వేరు ప్రెస్ మీట్ లో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడిన విషయాలు వేరని అన్నారు. మూసీ ప్రక్షాళనతో నల్గొండ ప్రజలకు మేలు జరుగుతుందని, కానీ ప్రతిపక్ష నాయకులు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై ఇప్పటికైనా గాదరి కిషోర్ చేస్తున్న అసత్య ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు మానుకోవాలన్నారు.లేకుంటే తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు. మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డిలు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకురి రమేష్, మాజీ జెడ్పీటీసి వంగూరి లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై సంస్కారహీనులు, చిల్లర ఎదవలు స్థాయిని మరిచి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొజ్జ శంకర్, జూలకంటి శ్రీనివాస్,కేసాని వేణుగోపాల్ రెడ్డి, బుర్రి యాదయ్య, ఏర్పుల రవి,కాంగ్రెస్ నాయకులు జూలకంటి సైదిరెడ్డి, కిన్నెర అంజి,గాలి నాగరాజు, మామిడి కార్తీక్ పాదం అనిల్, కంచర్ల ఆనంద్ రెడ్డి, మహమ్మద్,చింతపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కంచెట్లతో నిండిపోయిన శ్మశానవాటిక

- గేటు ముందు మట్టిపోయకుండా వదిలేసిన వైనం
- అడవిని తలపిస్తున్న పట్టింపు లేదా...!
- దహన సంస్కారాలకు లోనికి వెళ్లలేని పరిస్థితి

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని పలు శ్మశాన వాటికలకు అధ్వానంగా ఉన్నాయి. కంపచెట్లతో నిండిపోయి అడవులను తలపించే విధంగా ఉన్నాయి. మండలంలో 26 పంచాయతీ లలో పెద్దవూర మినహా అన్ని పంచాయతీ లలో 12,60,000 లతో గత ప్రభుత్వం నిర్మాణాలు చెప్పట్టింది.కానీ నాయినవాని కుంట తాండ పంచాయతీ శ్మశాన వాటిక కంప చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి, వర్షంవస్తే నీళ్ల జాలు వారుతున్నాయి. ఇంతవరకు కరెంట్ సదుపాయాలులేవు. నీటి సౌకర్యం లేదు ప్రజల వద్దనుంచి పన్నుల రూపంలో లక్షలు రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం, చివరకు మరణించిన తర్వాత దహన సంస్కారాలు చేసుకునేందుకు శ్మశాన వాటికలను అనుకూలంగా లేవు. దీంతో సొంతంగా స్థలాలు కొనుక్కొని సమాధులు నిర్మించుకుంటున్నారు. అడవులను తలపించే విధంగా ఉన్న శ్మశాన వాటికల్లో అంతిమ సంస్కారాలు ఎలా చేయాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండలంలో వెల్మగూడెం,పులిచర్ల, చలకుర్తి, పర్వేదుల, బట్టుగూడెం, పినవూర, ఉట్లపల్లి ప్రాంతాల్లో శ్మశాన వాటికలు ఆహ్లాదకరంగా, ఉద్యానవనంలా ఉన్నాయి. కానీ పెద్దవూర మండలం నాయినవానికుంట తండా పంచాయతీలోవున్న శ్మశాన వాటిక మరణించిన వారి భౌతిక కాయాలకు ప్రశాంతంగా దహన సంస్కారాలు చేసే అవకాశం లేకుండా ముందు గేట్ వద్ద కనీసం మట్టి కూడా పోయలేదు. ఇప్పటి వరకు ఒక్క దహన కార్యక్రమం కూడా జరుగలేదంటే ఆ శ్మశాన వాటిక పరిస్థితి ఎలాఉందో అర్థమవుతుంది. వాటర్ సౌకర్యం లేదు. ఇప్పటికైనా శ్మశానవాటికలను దహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా అన్నీ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

శ్మశాన వాటికలను పరిశీలిస్తాం

ఎంపీడీఓ ఉమాదేవి

ఇంకా మిగిలిన, పెండింగ్‌లో ఉన్న కరెంటు, నీటి వసతి, అలాగే కంపచెట్లు, పిచ్చి మొక్కలు తొలగించేలా చేస్తాం. శ్మశానవాటికలోకి మృతదేహాలను తీసుకొని వెళ్లేందుకు తగిన విధంగాచర్యలు తీసుకుంటాం.

రూ.3 లక్షల విలువ చేసే నల్ల బెల్లం పట్టివేత

- దాడిలో పాల్గొన్న హైదరాబాద్ ఎస్టీఎఫ్ టీం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



రూ.3లక్షలు విలువ చేసే నల్లబెల్లంను గురువారం హైదరాబాద్‌కు చెందిన ఎస్టీఎఫ్ టీం లీడర్ ఎస్ఐ బాలరాజు సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలోని జమ్మనకొండ తండాలో అక్రమంగానల్ల బెల్లం దాసి ఉంచారనే సమాచారం మేరకు గోదాం పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 300 కేజీల బెల్లం, 50 కేజీల అల్లం, 10 లీటర్ల నాటుసారా పట్టుబడింది. గుంటూరు మాచర్లకు చెందిన కృష్ణా నాయక్ నాటు సారా తయారీ కోసం వినియోగించే నల్ల బెల్లాన్ని అమ్మకాల కోసం గోదాంలో దాచిపెట్టి ఉంచాడు. పట్టుబడిన నల్ల బెల్లం ఆలం విలువ రూ. 3 లక్షలు ఉంటుంది. ఈ దాడుల్లో హైదరాబాద్ ఎస్టీఎఫ్ బాలరాజు సిబ్బంది, అలియా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిఐ కల్పన ఎస్సై సంపత్ పాల్గొన్నారు.బెల్లం పట్టుకున్నటువంటి సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలాసన్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్టీఎఫ్ టీం లీడర్ ప్రదీప్ రావులు అభినందించారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

- పోలీసు శాఖ సమాజ భద్రతే కాదు !
- సమాజ సేవలో ముందు
- ఎస్పీ శరత్ చంద్ర పవార్
- పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్త దానం శిబిరాలు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్త దానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన రక్త దాన కార్యక్రమాన్ని ఎస్పీ శరత్ చంద్రపవార్ ప్రారంభించి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీసులతో పాటు యువకులు ఎక్కువ అధిక సంఖ్యలో పాల్గొని దాదాపు 300 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. యువత ఎక్కువగా రక్త దానం చేయాలని ఎంతో మంది ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని అన్నారు.అలాంటి వారిని ఆదుకొని ప్రాణ దాతలు కావాలి అన్నారు.పోలీసు శాఖ సమాజ భద్రతే కాకుండా సమాజ సేవ చేయుటకు కూడా ముందు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫౌండేషన్ తరపునా వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డీఎస్పి రమేష్, నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్ ఎస్బి సిఐ రాఘవరావు,1 టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి,2 టౌన్ సిఐ డానియల్, శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి,ఆర్. ఐలు సంతోష్,శ్రీను,సూరప్ప నాయుడు, యస్.ఐలు, సిబ్బంది , యువత పాల్గొన్నారు.


పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా నిలుస్తుంది

పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లపుడూ అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అన్నారు. 2006సంవత్సరంలో ఆగస్టు 18 ఆత్మకూరు యం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ నక్సలైట్ల దాడిలో మరణించిన ఏఎస్ఐ ఎండి సుల్తాన్ మోహినోద్దీన్ కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా విధి నిర్వహణలో 15 మంది సంఘవిద్రశక్తులతో పోరాడి అమరులయ్యారని వారందరి త్యాగఫలితం ఈరోజు ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహిస్తున్నామని,వారి త్యాగాలు మరువలేని అన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఎస్.బి డి.ఎస్.పి రమేష్, అడ్మిన్ ఆర్. ఐ సంతోష్, పోలీసు అధికారులు సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరున్నారు.

నేడు చింతపల్లి పోలీస్ స్టేషన్లో ఉదయం 11.00 గంటలకు మీట్ యువర్ ఎస్పీ

ఎస్పీ శరత్ చంద్ర పవార్

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించే దిశగా శుక్రవారం చింతపల్లి పోలీసు స్టేషన్లో ఉదయం 11.00 గంటలకు మీట్ యువర్ యస్పి కార్యక్రమాన్ని నిర్వహించానున్నారని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధితుల యొక్క ఫిర్యాదులను పోలీసు స్టేషన్లలోనే పరిశీలించి సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ఆ మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యల గురించి ఎస్పి ని స్వయంగా కలిసి దరఖాస్తులు సమర్పించేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



విద్యార్థుల సంఖ్య పెరుగుదల పై దృష్టి సారించండి

- డీఈవో బిక్షపతి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుదలపై ఉపాధ్యాయులు దృష్టి సారించారని నల్లగొండ డీఈఓ బిక్షపతి సూచించారు. గురువారం మండలంలోని చందుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యను పరిశీలించి విద్యార్థుల సంఖ్య పెరుగుదలపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలన్నారుం ఆంగ్ల మాధ్యమంలో విద్యను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు ఏజెన్సీ ప్రతినిధులు మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం రుచికరంగా వండి విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఆయన వెంట ఎంఈఓ నాగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ, ఉపాధ్యాయులు ఉన్నారు.

బాల్యవివాహాల నిషేధంపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు

- ఆశ్రీత సంస్థ డైరెక్టర్ నాగరాజ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



సుప్రీం కోర్టు బాల్యవివాహాలపై ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు భారతదేశంలో బాలల హక్కులను రక్షించడంలో, సమాజంలో బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించడంలో కీలక మైలురాయిగా నిలిచింది. ఈ తీర్పు బాలల హక్కుల పరిరక్షణను ముమ్మరంగా పునరుద్ధరించగా, ప్రభుత్వాలు సంస్థలు కలిసి పని చేయాల్సిన అవసరాన్ని స్పష్టంగా చాటిందనీ అశ్రిత సంస్థ డైరెక్టర్ నాగరాజు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల అశ్రిత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అశ్రిత వంటి సంస్థలు ఈ తీర్పుకు మద్దతు తెలుపుతూ, బాల్యవివాహాల నిర్మూలనలో ఇప్పటికే అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఇంకా అనేక గ్రామాలను బాల్యవివాహ రహితంగా మార్చడంలో దోహదపడుతున్నాయనీ అన్నారు. ఈ తీర్పును స్వాగతిస్తూ, దేశాన్ని బాల్యవివాహాల నుండి విముక్తి చేయడంలో మా కృషి కొనసాగుతుందని తెలిపారు.ఈ తీర్పులో స్పష్టం చేసినట్లుగా, బాల్యవివాహాలు పిల్లల హక్కులను హరిస్తాయని, తద్వారా వారు తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే స్వేచ్ఛను కోల్పోతారని తెలిపిందని పేర్కొన్నారు.సిఎంఎఫ్ఐ 200 పైగా ఎన్జీఓలతో కూడిన సమ్మిళిత కూటమిగా 2023-24లో 1,20,000 కంటే ఎక్కువ బాల్యవివాహాలను అడ్డుకోవడంలో 50000 వేల బాల్యవివాహ రహిత గ్రామాలు ని స్థాపించడంలో ప్రధాన పాత్ర పోషించిందనీ అన్నారు. ఈ సమావేశంలో సమావేశంలో, ఆశ్రిత సంస్థ కోఆర్డినేటర్ వి. పర్వతాలు, ఫైనాన్స్ మేనేజర్ వెంకటేష్, మెరిన హెల్లేన్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం కలిసిన వట్టికోటి శేఖర్

నవతెలంగాణ-మునుగోడు

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మునుగోడు మండలానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వట్టి కోటి శేఖర్ గురువారం హైదరాబాదులోని ప్రగతిభవన్‌లోని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి ప్రజా పాలన అందించాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు , నాయకులు మతిభ్రమించినట్లు మాట్లాడడం సరైనది కాదని హెచ్చరించారు . కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తే ఎంతటి వారి కైనా తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జంగిలి నాగరాజు ఉన్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి

నవతెలంగాణ- చిట్యాల



మండలకేంద్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేశ్ కోరారు. మండలంలోని వెలిమినేడు ఆ పార్టీ గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం స్థానిక కందాల రంగారెడ్డి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సత్యం ,మండల రూరల్ కార్యదర్శి అరూరు శ్రీనుతో కలిసి మాట్లాడుతూ పత్తికి కనీస మద్దతు ధర క్వింటాల్ కు రూ. 10వేలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు నెల్లికంటే నరసింహ, గ్రామ శాఖ కార్యదర్శి పంది నరేష్ ,శాఖ కార్యదర్శులు నాతి వెంకటరామయ్య, ఆరూరి దుర్గయ్య ,సుర్కంటి మోహన్ రెడ్డి, నాయకులు దేశ బోయిన నరసింహ, ఆడెపు రమేష్ ,అరూరి శంబయ్య, బసవయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేట



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 21,22,23 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా జిల్లాకు చెందిన పలువురు ఎన్నికయ్యారు. జిల్లా నుండి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న మద్దెల జ్యోతి,జిల్లా కోశాధికారిగా పనిచేస్తున్న మేకన బోయిన సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న జూలకంటి విజయలక్ష్మి లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతి,సైదమ్మ, విజయలక్ష్మి లు మాట్లాడుతూ ఐద్వాను బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

'వాహనదారులు నిబంధనలు పాటించాలి'

నవతెలంగాణ-కోదాడటౌన్

ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ చేస్తున్న సమయంలో నిబంధనలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు. గురువారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న పలువురు వాహనదారులను ఆపి హెల్మెట్ ప్రాముఖ్యతను తెలియపరుస్తూ అవగాహన కల్పించారు. డ్రైవింగ్ చేస్తున్నవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనం యొక్క ఆర్సి పేపర్లు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ వంటివి తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. నెంబర్ ప్లేట్ లేకుండా,సెల్ ఫోన్, డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్,ర్యాష్ డ్రైవింగ్, మైనర్ లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాన్ని నడిపేవారు తప్పనిసరిగా డ్రైవింగ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఏ ఎస్ ఐ. సి ఎస్ రావు, హెడ్ కానిస్టేబుల్ సమ్మద్, హెూంగార్డులు శ్రీను, వెంకన్న ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలి

- సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించిన గవర్నర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందేందుకు, తద్వారా మెరుగైన జీవితాలను అందించేందుకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేటజిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూర్యాపేట జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతీ, సాంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 475 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమని అన్నారు. ప్రత్యేకించి సూర్యాపేట లాంటి జిల్లాలోని ప్రజలను దారిద్రరేఖ నుండి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.సూర్యాపేట జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు బాగున్నాయని, భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారత పై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు వారు తయారు చేసిన చేతి వస్తువుల ప్రదర్శనలో గుర్తించానని చెప్పారు. అలాగే స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళలను సమాజానికి తెలియజేయాలని అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తిగా పొంది అభివృద్ధి చెందుతారని అన్నారు . మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని, సమాజంలో ఉన్న చివరి



మనిషి వరకు అభివృద్ధి ఫలాలు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు.

జిల్లాలో విద్య, వైద్యం మెరుగైన స్థలంలో ఉన్నాయి..

సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 96.91 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యతోపాటు, చిన్న చిన్న చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, చిన్న చిన్న పరికరాల వంటివి తెలియజేస్తే వారు ఇంకా విజ్ఞానవంతులు కావడానికి అవకాశం ఉందమున్నారు. అలాగే ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ద్వారా వారు ఎక్కువ జ్ఞానాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని ఆయన అన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తక్కువ వ్యవధిలోనే దేశంలోనే వేగంగా అభివద్ధి చెందిన రాష్ట్రంగా ,తలసరి ఆదాయంలో సైతం ముందున్న రాష్ట్రంగా ముందుకు వెళుతున్నదని ,ప్రత్యేకించి ఐటి, సాఫ్ట్‌వేర్, ఫార్మా ,సైన్స్ రంగాలలో తెలంగాణ దేశంలోనే కాకుండా, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదన్నారు. వ్యవసాయంలో సైతం ముందుందని ,28 వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను వ్యవసాయానికి కేటించడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఆరు లక్షల నూతన ఆయకట్టును సష్టించి వచ్చే ఐదేళ్లలో 30 లక్షల ఎకరాల నూతన ఆయకట్టు కల్పించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రం కేంద్ర ప్రభుత్వానికి అన్ని విషయాలలో చురుకైన సహకారం అందిస్తున్నదని, ఆహార భద్రతలో భాగంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికీ 6 కిలోల బియ్యాన్ని అందజేస్తున్నామని, వారు మెరుగైన ఆహారాన్ని తీసుకోవాలన్న ఉద్దేశంతో వచ్చే జనవరి నుండి సన్నబియ్యాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కు అదనంగా 500 రూపాయల బోనస్‌ను సన్నధాన్యానికి ఇస్తున్నామని, దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఈ వానాకాలం 150 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రాష్ట్రంలో పండించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా చేయాలని తమ లక్ష్యమని, రైతుల పండించిన ధాన్యం సేకరించేందుకు 20వేల కోట్ల రూపాయలను అడ్వాన్స్‌గా ఉంచడం జరిగిందని, సూర్యాపేట జిల్లాలో నీటిపారుదల సౌకర్యం కింద ఆరు లక్షల 16 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతున్నదని, జిల్లాలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు రావాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు వారి వారి రంగాలలో చేసిన కృషిని రాష్ట్ర గవర్నర్‌తో పంచుకున్నారు.

అంతకుముందు గవర్నర్‌కు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అధికారులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ కార్యాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి,పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా అధికారులు, ప్రముఖులతో సమావేశ మందిరంలో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రముఖులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పేరిణి రాజ్ కుమార్ ,వాలీబాల్ ప్లేయర్ సుధాకర్ రెడ్డి, నేషనల్ కబడ్డీ ప్లేయర్ రవీందర్ రెడ్డి , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు గ్రహీత మధుసూదన్ రావు, విద్యారంగంలో కృషి చేసిన వెంకటేశ్వర్లు ,కాటుకూరి చంద్రారెడ్డి, తూము శ్రీనివాసరావు, వీర మహాదేవ్, ఉమారాణి పంచాయతీ కార్యదర్శి ,కొత్త భద్రయ్య చారి, షేక్ ముస్తఫా ,డాక్టర్ ఆనంద్, డాక్టర్ నందగోపాల్, అడ్వకేట్ శశిధర్, ప్రొగ్రెసివ్ ఫార్మర్ శేషు కుమార్, ఉత్తమ వ్యవసాయ జర్నలిస్టు ఎం.గోపయ్య ,కవి పెద్దిరెడ్డి గణేష్ ,థియేటర్ ఆర్టిస్టు వేముల వెంకటేశ్వర్లు, షీలా అవలీల, కవి, ఉపాధ్యాయుడు, రచయిత జి. వెంకటేశ్వర్లు, సిమెంటు ఇండస్ట్రీ డివిఎస్సార్ రాఘవరావు, వేముల నాగరాజు ,కెమికల్ ఇంజనీర్ రమేష్ బాబు, సాగర్ సిమెంట్ రమణమూర్తి, అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు దివ్య భవాని, ఎడవల్లి అనిల్ కుమార్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, గవర్నర్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్ ,జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన ,సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ,తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో మాట్లాడి మద్దతుదర, బోనస్ ఇప్పించాలి
- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కోరిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పత్తి రైతుల సమస్యలపై రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇట్టి సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని గవర్నర్ ని కోరారు. రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని..వరదల్లో పత్తి రైతులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని, ఎక్కడ కూడా వారికి ఒక రూపాయి సాయం చేసినట్లు గానీ వారి నష్టాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. అదే సమయంలో పత్తి కి సంబంధించి మన రాష్ట్రం పట్ల కేంద్రం కూడా వివక్ష చూపిస్తుందన్నారు. వాస్తవానికి గుజరాత్ రాష్ట్రం పండించే పత్తి కంటే తెలంగాణ రాష్ట్రం రైతాంగం పండించే పత్తి మంచిదని, నాణ్యమైందని అనేక సందర్భాల్లో (సిసిఐ) కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రశంసించిందిన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గుజరాత్ రాష్ట్రంలో మాదిరిగా తెలంగాణ రైతాంగానికి 8257 మద్దతు ధరను ఇప్పించాలని కోరారు. అలాగే తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 475 రూపాయలు బోనస్‌ను కూడా ఇప్పించాలన్నారు. వరుసగా అకాల వర్షాలతో పత్తి తడిసిపోయి దెబ్బతిన్నదని.. రావలసిన దిగుబడి కూడా అందలేదని.. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం అంచనా ప్రకారం ఎకరానికి10 నుంచి 12 కింటాలు వరకు రావాల్సిన పత్తి ఈ ఏడాది అకాల వర్షాలతో నాలుగు కింటాలుకూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రైతాంగానికి నష్టపరిహారాన్ని కట్టించాలని.. దానిపైన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు సిసిఐ కి సంబంధించిన కేంద్రాలను ఎక్కడ కూడా ప్రారంభించలేదని.. అక్కడక్కడ ఒకటి రెండు కేంద్రాలు తెరిచినప్పటికీ వచ్చిన పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉందని.. అవంకతో పత్తిని తీసుకోవడానికి నిరాకరిస్తున్నారన్నారు. దీంతో రైతులు తమ పత్తిని దళారులకు కింటా ను 5 వేలకు అమ్ముకుని దోపిడీకి గురవుతున్నారన్నారు. రైతులకు ఈసారి పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని.. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. మరోవైపు వడ్ల కొనుగోలుకు సంబంధించి ఇప్పటివరకు విధివిధానాలు కూడా సరిగా నిర్వర్తించలేదని తెలిపారు. ఇట్టి విషయాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని గవర్నర్ కు మెమొరండం అందజేసినట్లు తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు గురువారం మండల కేంద్రానికి చెందిన మేకల సాయి ఈనెల 30న తమిళనాడులో జరగబోయే సౌత్ జోన్ కబడ్డీ పోటీలో ఎంపికైన సందర్భంగా క్రీడాకారున్ని సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా అనేక ఉపయోగాలు ఉన్నాయని శారీరకంగా మానసికంగా దృఢంగా ఆనందంగా ఉంటారని ఆయన తెలిపారు చదువుతోపాటు క్రీడలలో మెలుకువలు నేర్చుకొని ఉన్నత శిఖరాలు చేరుకొని చదువు చెప్పిన గురువులకు తల్లిదండ్రులకు గ్రామానికి మండలానికి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు ఆయన వెంట వ్యాయామ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు ప్రకాష్ యువకులు కరుణాకర్ శ్రీరామ్ హరీష్ బన్నీ సతీష్ శ్రీకాంత్ మహేష్ ఫ్రూటీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలి

- రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి
- రైతు భరోసా ను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ స్కీంలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీతారాంపురంలోని ప్రియదర్శిని ఐటీఐ కాలేజీలో పట్టణ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య, గండమల్ల భాగ్యమ్మ, షేక్ సైదులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన వన్‌టౌన్ మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బీజేపీ దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయన్నారు. పెట్టుబడి దారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హామీలను అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12,000 ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. రైతులందరికీ రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైందని 60శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభ ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు మామిడి పుల్లయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సూర్యాపేట వన్‌టౌన్‌లో మూడు సంవత్సరాల కాలంలో పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాల నివేదికను వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామ శర్మ, సారగుండ్ల వెంకులు, అనుములపూరి బిక్షం, సంధ్యారాణి లకు ఈ మహాసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లపల్లి నరసింహారావు, పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మామిడి సుందరయ్య, మామిడి పుల్లయ్య, అర్వపల్లి లింగయ్య, కప్పల సత్యం, షేక్ సైదులు, గండమల్ల భాగ్యమ్మ, పిట్టల రాణి, గుండెపురి శశిరేఖ,పోతురాజులక్ష్మి,షేక్ గౌస్, ఒట్టే ఎర్రయ్య, మాధగోని మల్లయ్య, ఏర్పుల శేఖర్, రావుల నాగరాజు, రాచూరి జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకోవడం అభినందనీయం

- డిపో మేనేజర్

నవతెలంగాణ-సూర్యాపేట



అందరితో ఆప్యాయంగా పలకరిస్తూ తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ గత నెలలో ప్రమాదవశాత్తు మరణించిన అద్దె బస్సు డ్రైవర్ శ్రీను కుటుంబానికి రూ.75000 అందజేయడం అభినందనీయమని డిపో మేనేజర్ కే.సురేందర్ అన్నారు. గురువారం స్థానిక డిపోలో కార్మికుల ఆర్థిక సహకారం ద్వారా వచ్చిన డబ్బులను బాధిత కుటుంబాలకు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కుమార్తె పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్‌డ్ చేయడంతో పాటు మరో అద్దె బస్సు డ్రైవర్ వీరస్వామి కుటుంబానికి రూ.36000, ఆర్టీసీ కండక్టర్ ప్రకాష్ కుటుంబానికి రూ.45 వేలు డిపో కార్మికులందరూ స్పందించి ఆర్థిక సహకారం అందించటం సేవ గుణానికి నిదర్శనం అన్నారు. 40 రోజుల వ్యవధిలోనే ఇద్దరు కార్మికులు, ఒకరు కార్మికుల కుటుంబ సభ్యులు ప్రమాదవశాత్తు మరణించారని కార్మికులకు వేతనాలు తక్కువగా ఉన్న కూడా గొప్ప మనసు ఉన్నదని చాటి తమ కుటుంబ సభ్యుల వలె ఆర్థిక సహకారం 1,60,000 (ముగ్గురికి) అందించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) బి. సైదులు, సీనియర్ అసిస్టెంట్ పుల్లయ్య, బత్తుల సుధాకర్, ఎస్ ఎస్ గౌడ్, అద్దె బస్సు ఓనర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, సెక్యూరిటీ కానిస్టేబుల్ హరీష్ , ఘనీ, శ్రీకంట్లం, పవన్, జాన్ రెడ్డి, చారి, బి యస్ రెడ్డి,భాస్కర్, డి సి నాయక్,యూసుఫ్, అయోధ్య, చక్రయ్య,యాదగిరి, ఎల్లయ్య,ప్రభాకర్ మెంచు వెంకన్న, అనిల్,శంకర్, మల్లయ్య, ఎలేంద్ర, వినోద్,అద్దె బస్సు ఓనర్లు, డ్రైవర్లు, గ్యారేజీ కార్మికులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

దేశంలో రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సామిల్ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట నారాయణ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో శేషయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన సామిల్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వలన పేద మధ్యతరగతి సామాన్య కార్మికులు బతికే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో వివిధ సామిల్లు లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని వారికి కనీస వేతనాలు లేక వెట్టిచాకిరి చేస్తున్న కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని వారన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని కార్మికులకు అండగా సీఐటీయూ ఉంటుందని వారన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ టౌన్ కార్యదర్శి ఎం ముత్యాలు, యూనియన్ అధ్యక్షులు శేషయ్య, రమేష్, రాంబ్రహ్మం, బాబు, వెంకన్న, శ్రీను, కొండయ్య పాల్గొన్నారు.

పాలేరు వాగును తోడేస్తున్న ఇసుక మాఫియా

- ఇసుక ముఠాల మధ్య లొల్లి వీడియో వైరల్
- గ్రామాలలో ఇసుక కోసం ట్రాక్టర్ల జాతర
- ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇసుకతోలకాలు

నవతెలంగాణ-కోదాడరూరల్



పాలేరు వాగును ఆనుకుని ఉన్న నియోజకవర్గంలోని గ్రామాలు వరదకు కొట్టుకు వచ్చిన ఇసుక మేటలను తోడేస్తూ ఇసుక మాఫియా దందా షురూ చేశారు. ముఖ్యంగా కోదాడ, అనంతగిరి మండలాల్లోని నల్లబండ గూడెం, మంగళ్ తండా, కొత్తగూడెం గ్రామాలలో 24 గంటలూ ట్రాక్టర్ల జాతర సాగుతోంది. ఎలాంటి పర్మిషన్లు లేకుండా ఇసుకను ఎథేచ్ఛగా వేల రూపాయలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అనంతగిరి మండల పరిధిలోని పాలేరు వాగు పరివాహక ప్రాంతమైన కొత్తగూడెం గ్రామంలో ఇసుక ముఠా హంగామా సృష్టించింది. ఇసుక ముఠాల మధ్య గొడవలూ జరిగాయి. అది కాస్త వీడియోలు వైరల్ కావడంతో విషయం బయటకు పొక్కింది. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంతో అధికారులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సొంత ఇంటి పనుల పేరుతో సమీపంలో ఉన్న కోదాడకు ఇసుకను తరలిస్తూ ఎవరు ఏమన్నా అడుగుతారేమోనని అతివేగంగా జాతీయ రహదారిపై గ్రామాలలో ట్రాక్టర్లను నడుపుతూ అటు వాహనదారులను ఇటు గ్రామస్తులను అనేక ఇబ్బందులు పెడుతున్నారు. నల్లబండగూడెం గ్రామంలో ఇసుక కోసం ట్రాక్టర్లను వాగులోంచి ట్రాక్టర్ సగం వరకు మునిగినా ప్రాణాలకు లెక్కచేయకుండా ఇసుక కోసం వెళుతున్నారు అంటే ఇసుక వ్యాపారం ఏ విధంగా సాగుతుందో అర్థమవుతుంది అని పలువు అభిప్రాయపడుతున్నారు. సొంత ఇల్లు నిర్మాణం చేపడుతున్నామని చెప్పి, ఒక ట్రిప్పుకు 6వేల నుండి 7వేల వరకు పర్మిషన్ లేకుండా కోదాడకు ఇసుకను ఇష్టానుసారంగా తరలిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పర్మిషన్ లేకపోతే చర్యలు తప్పవు: కొత్తగూడెం కార్యదర్శి సతీష్

పర్మిషన్ లేకుండా ఇసుకను తీసుకొని వెళితే చర్యలు కచ్చితంగా తీసుకుంటామని తెలిపారు. ఇసుక మేటల వద్ద సిబ్బందిని ఉంచినట్లు ఆయన తెలిపారు. ఇటీవల ఇసుక ముఠాల ఘర్షణ జరిగినట్లు తెలిపారు. అందుకని సిబ్బందిని ఏర్పాటు చేశామని. నేరుగా తాను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

నౌకాదళ క్విజ్‌కి ఎంపికైన తేజ విద్యాలయ విద్యార్థులు

నవతెలంగాణ-కోదాడరూరల్



నౌకాదళ క్విజ్ జాతీయ స్థాయి తుది పోటీలకు ఎంపికైన తేజ విద్యాలయ విద్యార్థులను ప్రిన్సిపాల్ రమాదేవి సోమిరెడ్డి గురువారం అభినందిస్తూ ఓ ప్రకటనలో తెలియజేశారు. జాతీయ స్థాయిలో భారత నావికా దళం థింక్యూ 2024 పేరు మీద పాఠశాల స్థాయి విద్యార్థులకు దేశ వ్యాప్తంగా సెప్టెంబర్ నెలలో క్విజ్ నిర్వహించింది. ఈ పోటీలలో దేశవ్యాప్తంగా 9వేల పాఠశాలలు పాల్గొన్నాయి. మూడు దశల్లో రాత పరీక్ష , మౌఖిక పరీక్షల ద్వారా వడపోత పోసి ఉత్తర, దక్షిణ తూర్పు, పడమర విభాగాలుగా నాలుగు ప్రాంతాల్లో నుంచి జాతీయ స్థాయిలో తుది పోటీలకు అత్యుత్తమంగా నిలిచిన (16) పాఠశాలల జట్లను ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి రెండు పాఠశాలలు సూర్యాపేట జిల్లా కోదాడ తేజ విద్యాలయం, హైదరాబాద్ లోని జాన్సన్ గ్రామర్ పాఠశాల (మల్లాపూర్) ఎంపికయ్యాయి. తేజ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు నోముల సృజన్ గుప్త (9వ తరగతి), కొండ్ర నవీన్ కుమార్(10వతరగతి) జట్టు ఎంపికైనట్టు తెలిపారు. వీరికి తుది పోటీలు నవంబర్ 7, 8వ తేదిలలో కేరళలోని ఎఝిమల భారతీయ నావికా శిక్షణ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులు ఉస్తేల ధనుష్‌రెడ్డి, తల్లిదండ్రుల నుంచి నోముల వెంకటేశ్వర్లు వెళ్లడం జరుగుతుందని తెలిపారు.

మానవత్వాన్ని చాటుకున్న ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు

- పరిపూర్ణ చారి కుటుంబానికి ఒక లక్ష అరవై వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట



నిత్యం తమతో కలసి పనిచేసిన చేపూరి పరిపూర్ణాచారి (51) మరణం తీరనిలోటని ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ అన్నారు. గురువారం స్థానిక 32వ వార్డులోని మృతుని నివాసంలో కుటుంబ సభ్యులకు రూ. లక్షా60వేల ఆర్థిక సాయం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన చేపూరి పరిపూర్ణాచారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు, మెకానిక్‌లు కలసి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అక్బర్, ప్రధాన కార్యదర్శి పల్స మహేష్, కోశాధికారి అనిల్, గౌరవ సలహాదారులు యూసుఫ్, రాయపాటి శ్రీను, కుంచారపు నాగిరెడ్డి, బంధనాదం రాజు, మృతుని కుటుంబ సభ్యులు ప్రమీల, ప్రసన్న, సాయి బ్రహ్మచారి, ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, తోటి ట్రాక్టర్ మెకానిక్‌లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కి పలువురు కృతజ్ఞతలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని ఈద్గా కాంపౌండ్ గోడ నిర్మాణానికి రూ.52 లక్షల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలసి టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా మైనార్టీ నాయకులు ఎం ఏ మజీద్ ముస్లింల తరఫున మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నీ కలిసిధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా అందుకు సహకరించిన మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవిని అభినందించారు.

పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని టౌన్ హాలు నందు సూర్యాపేట జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణానికి చెందిన పిడమర్తి ఇంద్ర బాబుకు డిఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు ఆధ్వర్యంలో సన్మానం చేశారు ఈ సందర్భంగా బాబురావు మరియు ఇతరులు మాట్లాడుతూ ఇంద్ర బాబు సేవాగుణం పట్టుదల క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని కొనియాడారు ఆయన మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బొల్లెద్దు అరుణ్ పాశం నరసింహారావు లచ్చిమల్ల హరీష్ ఇట్టిమల్ల వినోద్ కే రాజు ఎస్ ప్రసాద్ కిషోర్ ఇషాక్ నాగేందర్ శ్రీధర్ శ్రీను పాల్గొన్నారు

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త మేకపోతుల సంతోష్ తన జన్మదినం సందర్భంగా వందమంది అయ్యప్పలకు మేకపోతుల సంతోష్, కవిత దంపతులు అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మేకపోతుల మట్టయ్య, జయమ్మ, అయ్యప్ప స్వాములు రామినేని ఆనంద్, మీసాల వెంకన్న, జల్లా సాయిరాం, అప్పయ్య, సత్యనారాయణ, ఉపేందర్, శ్రవణ్, పాల్గొన్నారు.

రుద్రాభిషేకం కార్యక్రమాలు ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎన్‌ఎస్పి క్యాంపు ఆవరణలో అక్టోబర్ 27న జరిగే మహా రుద్రాభిషేకం కార్యక్రమాలను కమిటీ సభ్యులు గురువారం జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీఐ చరమంద రాజు స్థల పరిశీలన చేసి అభిషేకం స్టేజి విఐపి గేటు పార్కింగ్ స్థలం పరిశీలించి కమిటీ సభ్యులకు సూచనలు చేశారు అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ 8 అడుగుల మట్టి శివలింగానికి 45 మంది నాగసాధువుల తో రుద్రాభిషేకం కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు.

భవన నిర్మాణ కార్మికుడు మృతి

నవతెలంగాణ-మునగాల

మండలం పరిధిలోని నేలమర్రి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఎస్‌కె సైదా(43) అకాల మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాంబాబు, యల్క సోమయ్య సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే సైదా మరణించడం బాధాకరమ న్నారు. సైదా మృతి భవనం నిర్మాణ కార్మిక సంఘానికి తీరనిలోటని చెప్పారు.ఆయన సంఘ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు.మృ తుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సైదాకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

మహిళలు తమ హక్కులపట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మహిళలు రాజ్యాంగ కల్పించిన హక్కుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు. హుజూర్నగర్‌లో మహిళా సమాఖ్య సభ్యత్వం ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరిగే అకృత్యాలను నిర్వహించడంలో విఫలమయ్యాయి అన్నారు అధికారులు మహిళల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎల్లావుల ఉమా పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు దంతగాని సావిత్రి గుండు తిరుపతమ్మ కారింగుల రమాదేవి దొంతగని లక్ష్మి బత్తిని ధనమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | అక్టోబర్ 25, 2024 | www.navatelangana.com



'పాల సేకరణధర తగ్గింపు సరికాదు'

నవతెలంగాణ-రాజాపేట

మదర్ డెయిరీకి పాలు అందిస్తున్న పాడి రైతులకు నష్టం కలిగేలా పాల సేకరణ ధర తగ్గించడం న్యాయం కాదని వెంటనే వెనక్కి తీసుకొని, పాడి రైతులకు సహకరించాలని కోరుతూ రాజపేట పాల సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న చైర్మన్లు మాట్లాడుతూ పాల ధరను తగ్గించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. పాల బిల్లులను ప్రతి 15 రోజులకు ఒకసారి వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సానుకూలంగా స్పందించి, తగ్గించిన పాల ధర విషయంలో నిర్ణయం చెబుతామని హామీ ఇచ్చారని చెప్పారు. పాల బిల్లులు కూడా త్వరగా వచ్చే విధంగా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు సందిల భాస్కర్ గౌడ్, పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఒగ్గు బిక్షపతి, సతీష్ రెడ్డి, రంగయ్య, ఏమ్మా వెంకటేష్, రామిడి బాబు రెడ్డి, బీదరబోయిన రవి, నాగరాజు, శ్రీశైలం పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు, తాళ్లసింగారంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్య రాశులలో తాలు, రాళ్ళు, మట్టి పెళ్లలు లేకుండా తేమ శాతం 17 లోపు ఉండేట్లు చూసుకోవాలని తెలిపారు. సన్న వడ్లకు మద్ధతు ధర రూ.2320తోపాటు బోనస్ రూ.500 కలిపి మొత్తం రూ.2820 పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరికృష్ణ, మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, సంఘం డైరెక్టర్లు బోరెం నర్సిరెడ్డి, పబ్బతి వెంకటేశం, దొడ్డి శ్రీశైలం, దుబ్బాక శశిధర్‌రెడ్డి, గుండెబోయిన రూపమ్మ, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటుపై.. భగ్గుమన్న పల్లెజనం

పచ్చటి పంటచేలతో ప్రశాంతమైన జీవనం గడుపుతున్న పల్లెవాసుల్లో ఒక్కసారిగా ఆధాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పెడుతున్నారన్న ప్రకటనతో గ్రామీణ జనంలో భయాందోళనలు భవిష్యత్తుపై అభద్రతాభావం, విషాద ఛాయలు ఒక్కసారిగా అలుముకున్నాయి. 'మాకు దిక్కెవరు, మమ్మల్ని కాపాడేదెవరు, మేము ఈ ఆపదనుండి ఎలా బయటపడాలి' అనే ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. జీవనోపాధి పోతే ఎట్లా బతకాలి పిల్లలను, వారి భవిష్యత్తును ఎలా నిర్మించాలి అనే ఆలోచనలతో ఎలాగైనా సరే ప్రాణాన్ని పణంగా పెట్టైనా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడాన్ని అడ్డుకుందామన్న సంకల్పం ఏర్పడింది. దానికి అఖిలపక్ష నాయకులు తోడయ్యారు ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.

- స్వచ్ఛందంగా భారీగా తరలిన జనం
- యుద్ధం మిగిలె ఉందంటున్న నాయకులు
- తమ ప్రాంతాన్ని ఎందుకు టార్గెట్ చేశారంటున్న పర్యావరణ
- భయాందోళనలో మండల ప్రజలు

నవతెలంగాణ రామన్నపేట

మండలంలో సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకోవడానికి నెల రోజులుగా వివిధ రూపాలలో ప్రజలు ఉద్యమాలు నిర్వహిస్తూనే ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందించి తమ గోడును వెళ్ళబోస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో భారీ ఎత్తున ఫ్యాక్టరీ ప్రతిపాదిత స్థలానికి వెళ్లి తమ నిరసన గళాన్ని గట్టిగా వినిపించారు. ప్రాణం పోయినా సిమెంట్ ఫ్యాక్టరీని కట్టనివ్వమని తేల్చి చెప్పారు. గోబ్యాక్ ఆదాని.. గోబ్యాక్ అంబుజా అంటూ నినాదాలు మారుమోగించారు.

మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌కు ఉత్తరం వైపున ఆదాని గ్రూపు వారు సుమారు 300 ఎకరాల భూమిని స్థానిక ఏజెంట్ల సహకారంతో రైతుల నుండి కొనుగోలు చేశారు. ఇంత భూమి ఎందుకు కొనుగోలు చేస్తున్నారని ఇక్కడ ఏం పెడతారని కొనుగోలుదారులను రైతులు ప్రశ్నించిన సందర్భంలో డ్రై ఫోర్ట్, లాజిస్టిక్ కంపెనీ, కంటైనర్ల డిపో పెడుతున్నారని చెప్పడంతో రైతులు, పట్టణ, మండల ప్రజలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని సంబరపడ్డారు. లాజిస్టిక్ డ్రైపోర్ట్ కాదు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పెడుతున్నారని, ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నారని గత నెల 22న ప్రముఖ పత్రికలలో నోటిఫికేషన్ రావడంతో కంగుతిన్న పట్టణ, మండల ప్రజలు గత నెల 24న ఆదాని కొనుగోలు చేసిన భూమిలోకి ఫ్యాక్టరీ ప్రతిపాదిత స్థలాన్ని సీపీఐ(ఎం) నాయకులుతో కలిసి వెళ్లి పరిశీలించి తమ నిరసన వ్యక్తం చేశారు. గత నెల 26న అఖిలపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, కాలుష్య సిమెంటు పరిశ్రమ ఏర్పడితే మన పరిస్థితి ఏంటని చర్చించారు. పర్యావరణ పరిరక్షణ వేదిక ఏర్పాటు చేసుకొని ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. వినతి పత్రాలు ఇవ్వడం, నిరసనలు, రాస్తారోకలు, ర్యాలీలు, నిర్వహించి వివిధ రూపాలలో వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఉద్యమించడం తప్ప తమని కాపాడే వారు ఎవరూ లేరని మండల ప్రజలు తేల్చుకొని పార్టీల రహితంగా ఉద్యమించారు.

మా బ్రతుకులను బుగ్గిపాలు చేయొద్దు: వస్త్ర వ్యాపారి లవణం పవన్ (రామన్నపేట)



ఏవో చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. కాలుష్యాన్ని వెదజల్లే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టి మా జీవితాలను బుగ్గిపాలు చేయొద్దు. దుమ్ము, ధూళి వచ్చి మా దుకాణంలో నిండిపోతే వ్యాపారాలు దెబ్బతింటాయి. మాకు శ్వాస కోస వ్యాధులు వచ్చి, ఆసుపత్రి పాలు కావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మా జీవనమే నాశనమవుతుంది. అందుకే సిమెంట్ ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తూ స్వచ్ఛందంగా బంద్ పాటించాం. అభిప్రాయ సేకరణకు వెళ్లి ఫ్యాక్టరీ వద్దు అని స్పష్టమైన అభిప్రాయాన్ని తెలియజేశాం. కాదని ఫ్యాక్టరీ పెడితే ఊరుకునేది లేదు.

యుద్ధం మిగిలే ఉంది: గొరిగె సోములు (సీఐటీయూ జిల్లా నాయకులు)



అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణ తోనే యుద్ధం ఆగిపోలేదు. యుద్ధం ఇంకా మిగిలే ఉంది. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయబోమని ఆదాని కంపెనీ యాజమాన్యం ప్రకటించేంత వరకు యుద్ధం కొనసాగుతుంది. ఇప్పటికే మండల ప్రజలం మూసి మురికితో మూగజీవాలు రైతులు రోగాల బారినపడి నరకం అనుభవిస్తున్నాం. దానికి తోడు సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టి మమ్ములను ఇంకా బాధల్లోకి నెట్టుదామంటే ఊరుకునే ప్రసక్తే లేదు. మమ్ములను ఏమి చేద్దామని, ఏ ముడి సరుకు దొరకని మా ప్రాంతంలో సిమెంట్ ఫ్యాక్టరీ పెడుతున్నారు. పర్యావరణ పరిరక్షణ వేదిక, అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలు నిర్వహించి ఎదుర్కొంటాం. పర్యావరణానికి, పశు సంపదకు, జీవవరణానికి నష్టం కలిగించే ఫ్యాక్టరీ నిర్మాణాన్ని అనుమతించబోము.

చేనేత వృత్తి నాశనం అయితది: చిందం ఉమాకాంతం (చేనేత వృత్తిదారుడు వెల్లంకి)



మా మండలంలో ఎక్కువగా చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాం. వస్త్రాలు తయారు చేయడంలో మా పని ఎక్కువ భాగం ఆరుబయటే జరుగుతుంది. ఆరుబయట ఆరబెట్టడం ఉంటుంది. సిమెంటు దుమ్ము, ధూళి వచ్చి నూలుపై పడడం వల్ల వస్త్రం నాణ్యతగా రాదు. పట్టు నేత అసలు సాగనే సాగదు. దీంతో మా వృత్తి నాశనం అవుతుంది జీవనోపాధిని కోల్పోతాం. ఇల్లు, వాకిలి, ఆస్తులు వదిలి పొట్ట చేత పట్టుకుని వలస పోవాల్సిన పరిస్థితి దాపరిస్తుంది. అందుకే సిమెంట్ ఫ్యాక్టరీని నిర్మిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.

పశువులకు, గొర్రె, మేకలకు మేత కరువవుతుంది: తీర్పాల మల్లయ్య (గొర్రెల కాపరి కొమ్మాయిగూడెం)



సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల దాని ద్వారా వచ్చే దుమ్ము ధూళి పచ్చి గడ్డి పై పడి పశువులు, గొర్రెలు, మేకలు మేతమెయ్యని పరిస్థితి వస్తుంది. పశు గ్రాసం కొరత ఏర్పడుతుంది. దీంతో పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకం వృత్తులు నాశనం అవుతాయి. పేద ప్రజలు రైతులు వృత్తిదారులు జీవించే ఎలాంటి ఇబ్బందులు లేని ప్రాంతం కొచ్చి ఫ్యాక్టరీ పెట్టాలనుకోవడం మమ్ములను మోసం చేయడమే, కాలుష్యం లేని, వ్యర్థాలు లేని పరిశ్రమ పెడతామని చెప్పి మా దగ్గర భూములు కొని కాలుష్యాన్నిచ్చే సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టడం మమ్ములను జీవోత్సవాలను చేయడమే. అందుకే సిమెంట్ ఫ్యాక్టరీ వద్దని దానిని వ్యతిరేకిస్తూ రామన్నపేట ప్రజలము ఒకే మాటపై ఐక్యంగా ఉన్నాం.

వ్యవసాయం ఆగమైతది: మిర్యాల మల్లేష్ రైతు రామన్నపేట



సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం అయితే వ్యవసాయం ఆగమైతది. పంట పొలాలపై సిమెంట్ దుమ్ము పేరుకుపోవడం వల్ల మొక్కలు శ్వాస తీసుకోవడం సన్నగిల్లి పంటలు ఎదగవు, దిగుబడి రాదు. మంచి విలువైన చెట్లు దెబ్బతింటాయి. సిమెంట్ ఫ్యాక్టరీ పేరుతో. అందుకే ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తున్నాం. ఎంత ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నాం. అందుకే మొన్న అభిప్రాయ సేకరణకు నిప్పులు కక్కుతూ వచ్చాం. మా కాల్వలను కూడా అందులోనే కలుపుకున్నారు.

ప్రజలను చైతన్యం చేయడంలో అగ్రగామిగా సీపీఐ(ఎం)



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

రామన్నపేటలో నెలకొల్పబోయే అదానీ అంబుజా సిమెంట్ ఇండస్ట్రీని వ్యతిరేకించడంలో ప్రజలను సమీకరించడంలో వారిని చైతన్యవంతం చేయడంలో సీపీఐ(ఎం) పాత్ర అగ్రగామిగా ఉన్నదని ఆపార్టీ జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ తెలియజేశారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నమస్తే తెలంగాణ పత్రికలో వామపక్షాలపై విషం చిమ్ముతూ రాసిన వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదానీ ఇండస్ట్రీ వల్లా ప్రజలకు ఎలా నష్టం జరుగుతుందో తెలియజేసి అన్ని రాజకీయ పక్షాలను సమీకరించడంలో, పర్యావరణ వేదికను ఏర్పాటు చేయడంలో ఎవరి పాత్ర ఉందో తెలుసా అని చిరుమర్తి లింగయ్యను ప్రశ్నించారు. రామన్నపేట మండలంలో వందలమందితో సదస్సు ఏర్పాటు చేసినప్పుడు ఎక్కడ వున్నావు చిరుమర్తి అని ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా పరిశ్రమను వ్యతిరేకించే విషయంలో సీపీఐ(ఎం)తో పాటు సిపిఐ, కాంగ్రెస్, బిజెపి, బీఎస్పీ, డీఎస్పీ, ఉద్యోగ, కార్మిక, విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలు, స్థానిక టిఆర్ యస్ నాయకత్వం అందరూ కలిసి సమిష్టిగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా సిపియం జిల్లా కమిటి సభ్యులు పర్యావరణ వేదికకు కన్వీనర్ గా, కో - కన్వీనర్ గా కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ యండి రెహాన్ లు ఉన్నారని తెలియజేశారు. సమిష్టి ఆలోచనతో తెగువతో అదాని పరిశ్రమకు వ్యతిరేకంగా పోరాడితే ఈ విషయాలు ఏ మాత్రం తెలుసుకోకుండా నమస్తే తెలంగాణ పత్రిక ఇష్టం వచ్చినట్టు రాయడం, మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య వాగడం ఆయన స్థాయిని దిగజార్చుకోవడమే నని వీటిని ఖండిస్తున్నాము అని పునరుద్ఘటించారు.నమస్తే తెలంగాణ పత్రిక రాష్ట్ర బృందం మండలానికి దిగివచ్చి వాస్తవాలు తెలుసుకోనీ రాయాలని వారు అన్నారు.ఈ జిల్లా కమిటీ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరు బాలరాజ్ గౌడ్, కల్లూరి మల్లేశం, దాసరి పాండు ,దొనూరు నర్సిరెడ్డి, అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు, జెల్లెల పెంటయ్య ,దయ్యాల నరసింహ, యండి పాషా, కృష్ణారెడ్డి, బబ్బూరి పోశెట్టి, బొల్లు యాదగిరి, బండారు నరసింహ, రాజు, ఎక్బాల్, బొడ్డుపల్లి వెంకటేశం, వెంకటనర్సు, రాములమ్మ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లాలో ధాన్యం కెనుగోలు కేంద్రాలను ప్రారంభించారు తప్ప కొనుగోలు చేయడం లేదని, వెంటనే కొనుగోలును వేగవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజ్ గౌడ్ లు అన్నారు. గురువారం తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగేకు యాదాద్రి భువనగిరి జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని అన్నారు ఇతర జిల్లాల మాదిరిగా ధాన్యం పట్టకుండా ఐకెపి, పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. 40 కిలోల బస్తాకు 41 నుండి 42 కిలోల వరకు తూకం వేస్తూ, రైతులను మోసం చేస్తున్నారని బస్తా కు బస్తా లేదా 750 గ్రాములు అదనంగా తూకం వేయాలని అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వెంటనే పత్తి కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నర్సింహులు, సంస్థాన్ నారాయణపురం పిఎసిఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి, నాయకులు దోనూరి నర్సిరెడ్డి లు పాల్గొన్నారు .

ఫ్యాక్టరీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



- ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి

నవతెలంగాణ-రామన్నపేట

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ప్రజాభిప్రాయ కార్యక్రమానికి రామన్నపేట పరిసర గ్రామాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కాలుష్యకారక ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పినందున సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిమెంట్ కంపెనీకి వ్యతిరేకంగా రామన్నపేటలో జరిగిన ప్రజా పోరాటం చారిత్రాత్మకమైనదని ఆయన అన్నారు. ప్రజల యొక్క ఆగ్రహావేశాలను దృష్టిలో పెట్టుకుని, పాలకులు తమ అభిప్రాయాలను మార్చుకుని, ఎట్టి పరిస్థితులలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం రామన్నపేట పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేయడానికి సిద్ధం కావద్దన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి విచ్చేస్తున్న తనతోపాటు ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. నిజంగా నకిరేకల్ ప్రజల కోసం నిలబడిన ఎమ్మెల్యే అయితే రామన్నపేట పరిసర ప్రాంతాల్లో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు కానీయకుండా చూడాలని కోరుతున్నాను అన్నారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇటీవల పోరాటం గురించి కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా మాట్లాడడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. రెండు సంవత్సరాల పాటు వెలిమినేడు ఇండస్ట్రియల్ పార్కు కు వ్యతిరేకంగా తాము పోరాడుతుంటే, ఆనాడు తమని అరెస్టు చేయించారన్నారు. ఈనాడు ఎమ్మెల్యే వేముల వీరేశం అరెస్టు చేయిస్తే, ఆనాడు చిరుమర్తి లింగయ్య అరెస్టు చేయించారన్నారు. ఆయన వెంట పి ఆర్ పి ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్ గోపాల్ ప్రజాపతి, పిఆర్పిఎస్ రామన్నపేట మండలం అధ్యక్షుడు నన్నూరి శంకర్ రెడ్డి, కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ బొడ్డు శంకర్, రిటైర్డ్ ఎం.ఈ.ఓ. బొడ్డు వెంకటేశం ఉన్నారు.

విద్యార్థుల సమస్యలగోడు వినేదెవరు ?

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు



నవతెలంగాణ-భువనగిరి అర్బన్

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని, విద్యార్థుల సమస్యలగోడు వినేదెవరని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని తెలిపారు. మూడు సంవత్సరాలుగా స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాలల బందు చేసే పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. విద్యార్థులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ జగన్ ,ఉదయ్, భవాని, శంకర్ నరేందర్, మహేష్, సతీష్, వెంకటేష్ శివ, అనూష, కీర్తన, మమత పాల్గొన్నారు.

27న సదర్ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



- యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల యాద మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల 27న హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే యాదవ సదర్ సమ్మేళనానికి యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి పెద్ద ఎత్తున యాదవ సోదరులు తరలి రావాలని యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల యాద మల్లయ్య యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ లు పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి పట్టణంలోని ఎస్వి హొటల్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. ఈ సమ్మేళనానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ హాజరవుతారని వారు తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే సదర్ సమ్మేళనం అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు శెట్టి బాలయ్య యాదవ్, యాదవ సంఘం జిల్లా నాయకులు వడిచెర్ల కృష్ణ యాదవ్, రాసాల దత్తు యాదవ్, మంద జంగయ్య యాదవ్, మదనబోయిన నరేష్, కృష్ణ యాదవ్, యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్, జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారు కొడారి వెంకటేష్ యాదవ్‌లు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినికి ఎంబీబీఎస్ సీటు



నవతెలంగాణ-రామన్నపేట

అది చాలా నిరుపేద కుటుంబం. చిన్న చిల్లర కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన ఎండి జహంగీర్ కూతురు సానియా నీట్ ఎంట్రన్స్ పరీక్ష రాసి మొదటి ప్రయత్నంలోనే మంచి ర్యాంక్ సాధించి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సంపాదించుకుంది. కాలేజీలో ఫీజు చెల్లించి చేరడానికి ఆర్థిక స్తోమత లేక పోవడంతో తల్లిదండ్రులు సందిగ్ధంలో ఉన్నారు. ఎవరైనా దాతలు సహకరిస్తే తమ అమ్మాయి డాక్టర్ అవుతుందని కోరారు. నిరుపేద విద్యార్థినికి ఎంబిబిఎస్ సీట్ రావడంతో గ్రామస్తులు ఆ విద్యార్థిని అభినందించారు.

రచ్చబండ నిర్మాణదాతకు సన్మానం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో రచ్చబండ సమావేశ గద్దెను తన సొంత నిధులతో నిర్మించిన కర్నేకంటి యాదయ్యను గురువారం గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే విధంగా గ్రామస్తులు తనకు సహకరిస్తే రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని కాలువల మరమ్మతుల నిమిత్తం తన స్వంత నిధుల నుండీ సంవత్సరంకు రూ. 1లక్ష విరాళంగా ఇస్తానని, గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు.

సరస్వతమ్మకు నివాళులు

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు కాంగ్రెస్ నాయకులు గనగాని అనిల్ తల్లి గనగాని సరస్వతమ్మ, హైద్రాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందడంతో గురువారం మోత్కూరులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సరస్వతమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహా రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండ గోని రామ చంద్రు గౌడ్, అవి శెట్టి అవిలుమల్లు, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పురుగుల వెంకన్న, బద్ధం నాగార్జునరెడ్డి, ఉయ్యాల అంజయ్య, బయ్యని రాజు,బుంగపట్ల యాకయ్య, కోమటి మత్స్య గిరి, బద్ధం వెంకట్ రెడ్డి, బందెల రవి కొయ్యల కారి నరేందర్, బుర్ర యాదయ్య, బీసు యాదయ్య, కోల శివ, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగ, కార్మికుల, ఆర్టిజన్‌ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-రామన్నపేట



విద్యుత్ ఉద్యోగ, కార్మికుల, ఆర్టిజన్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం1104 చౌటుప్పల్ డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి డిమాండ్ చేస్తారు. గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగుల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 26న హైదరాబాద్ విద్యుత్ కార్యాలయం మింట్ కాంపౌండ్ వద్ద నిర్వహించే మహాధర్నా ను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సంస్థలో ఎన్నో ఏళ్లుగా ఆర్టిజన్ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులను వెంటనే సంస్థలో విలీనం చేసుకొని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ట్రెజరర్ మేకల సురేష్, జాయింట్ సెక్రెటరీ నోముల యాదయ్య, కణతాల సత్తిరెడ్డి, కూనూరు మహేష్, యాదగిరి, గోపాల్, చాంద్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఏర్పాటుచేయాలి



- ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటుచేయాలని, 2019 తర్వాత ఎన్‌రోల్ చేసుకున్న న్యాయవాదులందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలని ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలు) జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు తడక మోహన్‌లు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం చౌటుప్పల్‌లో ఐలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యాయవాదులపై వరుసగా దాడులు, హత్యలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, రక్షణ చట్టాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. 2019 నుండి ఇప్పటి వరకు ఏ ఒక్కరికి కూడా హెల్త్ కార్డులు ఇవ్వలేదని, వెంటనే మంజూరుచేయాలని కోరారు. ఈ నెల 26,27 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించే మూడవ రాష్ట్ర మహిళా కన్వెన్షన్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి రాపోలు వేణు, జెల్ల రమేశ్, పి.మహిపాల్‌రెడ్డి, ఐలు జిల్లా నాయకులు ఎమ్‌డి.ఖయ్యుమ్, జక్కర్తి శేఖర్, పాల పరమేశ్, శ్రీశైలం, అల్లి స్వాతి పాల్గొన్నారు.

గాదరి కిషోర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-మోత్కూర్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం కాంగ్రెస్ పార్టీ మోత్కూరు మున్సిపల్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో గాధరికిషోర్ కుమార్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గాధరి కిషోర్ కుమార్, తన స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహా రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ పేల పూడి వెంకటేశ్వర్లు, పర్రె పాటి యుగంధర్,మున్సిపల్ వైస్ చైర్మన్ బోల్లెపల్లి వెంకటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మందుల సురేష్,పల్లపు సమ్మయ్య, మెంట సురేష్, కురెళ్ళ కుమార స్వామి, అవిశెట్టి రాజు,బద్ధం నాగర్జున రెడ్డి,పల్లే భిక్షం,బద్ధంవెంకట్ రెడ్డి,బయ్యని రాజు,కోమటి మత్స్య గిరి, మెంట నర్సింహా,అన్నెపు నర్సింహా, మెంట నాగేష్,ఉయ్యాల అంజయ్య,కురిమిళ్ళ రాములు, సుంకిశాల అనిల్, గడ్డం లక్ష్మయ్య,గడ్డం సోమ నర్సయ్య, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు అన్నెపు పద్మ, కురిమిళ్ల ప్రమీల, సోమలక్ష్మీ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఊదరి ఊషయ్య-యాదమ్మ దంపతుల కుమార్తె రమణ కొంతకాలంగా కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమైంది. గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి రూ. 12వేల విలువైన నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ దాచేపల్లి ప్రకాశ్‌గుప్త మాట్లాడారు. పేదవారికి సేవలు అందించడం, ఆర్థిక సహాయ సహకారాలు అందించడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఛైర్మన్ నాంపల్లి రమేశ్, క్లబ్ అధ్యక్షులు కొసనం రాంరెడ్డి, గోశిక కరుణాకర్, ఎమ్‌డి.అత్తార్ పాషా, మొగుదాల రమేశ్‌గౌడ్, కాసుల వెంకటేశంగౌడ్, సిలివేరు మంగయ్య, సూరోజు సత్యనారాయణచారి, నాయకులు ఉప్పాగుల శ్రీను, మొగుదాల వెంకటేశంగౌడ్, ఊదరి నర్సింహా, సత్తయ్య పాల్గొన్నారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి
శుక్రవారం | అక్టోబర్ 25, 2024 | www.navatelangana.com

గ్రామ తాగునీటి సహాయకుల శిక్షణా కార్యక్రమం ముగింపు

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

గ్రామ పంచాయతీలో ప్రజలకు తాగునీటి అందించడం సహాయకులలో నాణ్యత జాగ్రత్తలు అవసరమని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన తాగునీటి సహాయకుల ముగింపు రోజు శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు.గ్రామపంచాయతీలో నీటి సరఫరాను అందజేసే గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ నీటిని ప్రజలందరికీ స్వచ్ఛమైన నీటిని అందించాలని తెలిపారు.శిక్షణకు హాజరైన మంచినీటి సహాయకులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఈ పాండు ఈ ఈ శ్రీనివాసరావు , అరుణాకర్ రెడ్డి,ఎంపీడీవో హసీం ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ రవికుమార్, ఎంపిఓ రాజేష్, ఏపీవో ఈశ్వర్, ల్యాబ్ స్టాఫ్ నీటి పరిశీలన సిబ్బంది ఆయా గ్రామాల త్రాగు నీటి సహాయకులు పాల్గొన్నారు.

బీసీ జేఏసీ చైర్మెన్‌గా ధనుంజయ నేత

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

ఉమ్మడి నల్లగొండ జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ గా పెండెం ధనంజయ నేత ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నియమించారు. హైదరాబాద్ విద్యానగర్ బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ధనంజయ్ లాంటి బలమైన వ్యక్తులు బిసి ఉద్యమంలో ముందుండడం చాలా సంతోషకరమని, ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ యువకులు బిసి ఉద్యమంలో పాల్గొని బహుజన రాజ్యాధికారం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, నాయకులు జెల్లా నరేందర్, నీల వెంకటేశం, నందగోపాల్, ఉదయ్, వనమాల రమేష్, చాపల యాదయ్య సయ్యద్, గంజి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఒకే దేశం ఒకే ఎన్నిక రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం



- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి**

నవతెలంగాణ- సూర్యాపేట

ఒకే దేశం ఒకే ఎన్నిక జమిలి విధానం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.గురువారం స్థానిక మల్లు వెంకట్ నరసింహ రెడ్డి భవన్లో జరిగిన సూర్యాపేట రూరల్ ,సూర్యాపేట త్రీ టౌన్ పార్టీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు రాష్ట్ర శాసనసభలు ఏకకాలంలో ఎన్నికలు జరగాలని రామనాథ్ కోవింద్ కమిటీ సిఫార్సులను కేంద్ర క్యాబినెట్ ఆమోదించడం దారుణం అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అన్నది ఆర్ఎస్ఎస్, బిజెపిల మానస పుత్రిక అని విమర్శించారు. జమిలీ ఎన్నికలు జరిపితే రాజ్యాంగం రెండో మౌలిక పునాదులైన ప్రజాస్వామ్య సమైక్య విధానాలకు విఘాతం కలుగుతుందని విమర్శించారు. చెరుకు సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సూర్యాపేట త్రీ టౌన్ కార్యదర్శి మేకన బోయిన శేఖర్, సూర్యాపేట రూరల్ కార్యదర్శి మారం చంద్రారెడ్డి, మండల కమిటీ సభ్యులు మండడి రామ్ రెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, చిట్లేంకి యాదగిరి, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, తీగ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వాస్తవిక ప్రజాభిప్రాయ నివేదికను పంపాలి

- **ఎసెన్షియల్ కమిటీకి పంపే రిపోర్టును బహిరంగపరచాలి**
- **అఖిలపక్షాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగేకి వినతి**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రామన్నపేటలో ఆదాని-అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనకు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో పూర్తి స్థాయిలో వ్యతిరేకత తెలిపినందున ఎసెన్షియల్ కమిటీకి వాస్తవికంగా నివేదిక పంపి పరిశ్రమ రాకుండా చూడాలని రామన్నపేట పర్యావరణ పరిరక్షణ వేదిక, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగేకి కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రామన్నపేటలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో దాదాపుగా 10వేల మంది పాల్గొన్నారని అన్నారు. వచ్చిన ప్రతీ వారు సిమెంట్ కాలుష్య పరిశ్రమ మాకొద్దు, మా ప్రాంతాన్ని కలుషితం చేయొద్దు అంటూ వ్యతిరేకించారని, అన్ని గ్రామాల ప్రజలు పరిశ్రమకు వ్యతిరేకంగా మాట్లాడాలని పనులు వదులుకొని మరీ వచ్చి అభిప్రాయాలు తెలిపారనారు. పూర్తిస్థాయిలో వ్యతిరేకంగా వచ్చిన అభిప్రాయాలను వాస్తవికంగా నివేదిక ఇవ్వాలని,పంపిన నివేదికను బహిరంగపరచి ప్రజాలముందు ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి,మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జల్లెల పెంటయ్య కో-కన్వీనర్ యం.డి రెహాన్,బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య,సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ,సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ సర్పంచ్ గోదాసు పృథ్విరాజ్,టిడిపి మండల నాయకులు ఫజల్ బేగ్,జమీరొద్దీన్, యండి.అక్రమ్, డిఎస్పీ మండల నాయకులు నకిరేకంటి నరేందర్, బావాండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, బీఎస్పీ మండల నాయకులు నోముల రాజు లు పాల్గొన్నారు.



సమస్యల వలయంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీలు

- **పెరిగిన నిత్యావసరాల ధరలతో నిర్వాహకుల అవస్థలు**
- **నెలనెలా వేతనాలు రాక ఇబ్బందులు**
- **అప్పులు చేసి వండిపెడుతున్న వైనం**
- **పట్టించుకోని అధికారులు**

నవతెలంగాణ-కోదాదరూరల్



మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు నెలనెలా బిల్లులు రాకపోకవడం, ధరల పెరుగుదలతో మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులకు తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. సకాలంలో బిల్లులు అందక వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. ఆరు నెలలుగా ఏజెన్సీలకు బిల్లులు అందడం లేదు. మరో వైపు నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. మధ్యాహ్న భోజనం నిర్వాహకులు అప్పు చేసి విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు. పలు పాఠశాలల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.

సూర్యాపేట జిల్లాలో 1,266 పాఠశాలలు ఉన్నాయి. భోజన పథక నిర్వహణకు గాను సన్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ నుండి సరఫరా చేస్తారు. మధ్యాహ్న భోజనంలో ఆకుకూరలు, వారానికి మూడు కోడిగుడ్లు అందజేయాలి. గుడ్డుకు రూ.5 చెల్లిస్తారు. ప్రభుత్వము చెల్లించే బిల్లులు సరిపోకపోవడంతో అప్పులు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు కుకింగ్ ఛార్జీల కింద ఒక్కొక్కరికి రూ.5.45 చెల్లిస్తారు. ఆరవ తరగతి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు రూ.7.17లు 9,10 తరగతుల విద్యార్థులకు రూ.9.95 చొప్పున చెల్లిస్తారు. గత విద్యా సంవత్సరం సంబంధించి 9,10 తరగతుల బిల్లును జనవరి నుంచి ఏప్రిల్ నెల వరకు రావాల్సి ఉంది. ఈ విద్యా సంవత్సరం జూన్, జూలై మాసాల బిల్లులు నేటికీ మంజూరు కాలేదు.

లక్షల్లో బిల్లులు పెండింగ్లో ఉడడంతో ఏజెన్సీల మహిళలు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. బిల్లులు నెలవారీగా రాకపోవడం కూరగాయల, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడము దీనికి తోడు గుడ్ల ధరలు కూడా ఆకాశాన్ని అంటడంతో భోజనపథకాన్ని నిర్వహించలేకపోతున్నామని ఏజెన్సీల మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పప్పుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. టమాట, దోసకాయలు, అలుగడ్డ, బీరకాయ, దొండకాయతో పాటు ఆకుకూర ధరలు పెరిగాయి. ఒక్కొక్క కూరగాయల ధరలను పరిశీలిస్తే కిలో రూ.60కు తక్కువగా ఏ కూరగాయల ధరలు లేవు. దీంతో ప్రభుత్వము చెల్లించే బిల్లులు సరిపోక అప్పుల పాలు కాక తప్పడం లేదని ఏజెన్సీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మార్కెట్లో ఒక్క గుడ్డు రూ.7 ఉంది. ప్రభుత్వము రూ.5 మాత్రమే చెల్లిస్తూ ఉండడంతో ఒక్కొక్క గుడ్డుకు రూ.2 నష్టం వస్తుందని వారు అంటున్నారు. ధరలు పెరుగుతున్నప్పుడు అందుకు అనుగుణంగా బిల్లులు పెంచడం లేదని అంటున్నారు. ముఖ్యంగా విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో భోజన పథకం నిర్వహణ మరింత భారమైంది. అంతేకాకుండా ఆరు మాసాలుగా గౌరవ వేతనం ఇవ్వడం లేదు. భోజన పథక ఏజెన్సీల మహిళలకు ఒక్కొక్కరికి నెలకు రూ.1000 గౌరవ వేతనము చెల్లిస్తారు. ఆరు మాసాలుగా అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

ఇది ఇలా ఉండగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథక నిర్వహణకు వంటశాలలు అన్ని పాఠశాలల్లో లేవు. కొన్ని పాఠశాలల్లో మాత్రమే వంటశాలలు ఉన్నాయి. దీంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పాఠశాలల్లో ఆరుబయట వంటలను 8 తయారు చేయాల్సి వస్తుంది. భోజన పథకానికి సంబంధించి బియ్యము తదితర సామాగ్రిని భద్రపరిచేందుకు వంటశాలలు లేకపోవడంతో ఏజెన్సీల మహిళలు ఇళ్లలోనే భద్రపరచాల్సి వస్తుంది. ఎక్కువ పాఠశాలల్లో వంటశాలలు అసంపూర్తిగా ఉన్నాయి. సరిపడా నిధులు మంజూరు చేయక చేసిన నిధులు సరిపోక కాంట్రాక్టర్లు మధ్యలోనే వదిలేశారు. వంట గదులు నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు చేస్తున్న విజ్ఞప్తులు అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వము అనేక చర్యలను తీసుకుంటుంది. పూర్తిస్థాయిలో అమలు చేయడంలో జాప్యం జరుగుతుండడంతో పథకాల లక్ష్యము దెబ్బతింటుంది. మధ్యాహ్నం భోజన పథక బిల్లును పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాలని, నెలవారీగా బిల్లులను చెల్లించాలని గౌరవ వేతనాలు మంజూరు చేయాలని ఏజెన్సీల మహిళలు కోరుతున్నారు. లేనిపక్షంలో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాల్సి వస్తుందని వారు అంటున్నారు.

ప్రభుత్వం చెప్పిన హామీలు అమలు కాలేదు:
సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ



మధ్యాహ్నం భోజన కార్మికులకు ప్రభుత్వం ఒక్కొక్కరికి నెలకు రూ.3000 చొప్పున ఇస్తామని చెప్పిన హామీ అమలుకాలేదు. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన అధికారులు వాటి డబ్బులు ఏజెన్సీ అకౌంట్లో జమ చేయడం జరుగుతుంది. పకడ్బందీగా మధ్యాహ్నం భోజనం పథకం నిర్వహించాలంటే ఏజెన్సీలకు లోన్ ద్వారా కొంత అమౌంట్ ని అందించాల్సిన అవసరం ఉంది. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మెనూ రేట్లు యుపిఎస్ కు పది రూపాయలు ఒక్క విద్యార్థికి జడ్పిహెచ్ఎస్ కు 20 రూపాయలు చొప్పున ఇవ్వాలని హాస్టల్లో విద్యార్థులకు ఒక రేటు మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ ద్వారా ఉండే విద్యార్థులకు ఒక రేటు కాబట్టి ఏ విద్యార్థి అయినా భోజనం ఒకే విధంగా మెనూ ఉండే విధంగా చూసి సమానంగా రేట్లు విద్యార్థులకు నిర్ణయించి ఇవ్వాల్సిందిగా కోరారు. ఇకనైనా పకడ్బందీగా ప్రభుత్వ స్కూల్లో పై నిధులు కేంద్రీకరించి అమలు చేయాల్సిందిగా కోరుతున్నాను.

అధిక ధరలను వెంటనే తగ్గించాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కో లిశెట్టి యాదగిరి రావు**

నవతెలంగాణ-నూతన్‌కల్

దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా తాసిల్దార్ కార్యాలయం ముందు సిపి ఐ ఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ నిత్యవసర వస్తువులపై అనునిత్యం పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతోపేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలో నిల్వ ఉన్న బియ్యం, గోధుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుపులుసు సత్యం,మండల కమిటీ సభ్యులు బో జ్జా శీను,అల్లిపురం సంజీవరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, తోట్ల లింగయ్య, పులసరి వెంకట ముత్యం, రవి, శ్రీను, యాదగిరితదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ

అందరూ నిత్యం యోగ, ఆసనాలు చేయడం ద్వారా ఒత్తిడులకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని యోగ ప్రధాన గురూజీ చిదళ్ల వెంకటేశ్వర్లు కోరారు. గురువారం స్థానిక మేరెడ్డి రామచంద్రారెడ్డి గ్రంథాలయంలో యోగ గురూజీ 60వ జన్మదిన వేడుకల్లోపాల్గొని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు సైదయ్య,పంతులు నాయక్,కోలా సైదులు,వెంకన్న, నాగభూషణం, వయిడిమర్రి సురేష్, నాగేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, మక్ష, భీంలా, మాలోత్ దశరథ్ నాయక్, కోటయ్య, పరమేష్, సుదర్శన్ రెడ్డి, భాష్యా నాయక్,ప్రసాద్,శ్రీనివాస్, మహేష్,లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

తండ్రి కర్మకాండకు వెళ్లి తనయుడు మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



మృతి చెందిన తండ్రి కర్మ కాండ చేస్తూ స్నానానికి వెళ్లి కోనేరులో మునిగి తనయుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ...గ్రామానికి చెందిన పోలోజు మహేష్ చారి 22. నెల రోజుల క్రితం తన అనారోగ్యం తో మృతి చెందిన తండ్రి ఖర్మ కాండ చేసి కోనేరులో స్నానానికెళ్లి ప్రమాద వశాత్తూ జారిపడి మృతి చెందాడు. తండ్రి రుక్నాచారికి ఇద్దరు కూతుర్లు ఒకకుమారుడు ఉండగా 15ఏండ్ల క్రితం నూతనకల్ మండలం ఎర్రపాడ్ గ్రామానికి బతుకు దెరువు కోసం వెళ్ళాడు. అక్కడే బంగారం పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల రుక్నాచారి అనారోగ్యం పాలయ్యాడు. తిరిగి సొంత గ్రామమైన పాత సూర్యాపేటకు వచ్చారు. చికిత్స పొందుతూ నెల రోజుల క్రితం రక్నాచారి మృతి చెందాడు. గురువారం బ్రాహ్మణులు చెప్పిన విధంగా తండ్రి కి కర్మ కాండ చేసేందుకు కొడుకు మహేష్ తో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామ సమీపంలో ఉన్న చక్రయ్య గుట్ట వద్ద వెళ్లారు. కర్మకాండ పిండపాయితాల కార్యక్రమం చేశారు. అనంతరం గుట్ట పై ఉన్న కోనేరులో కుటుంబ సభ్యుల తో స్నానానికి వెళ్లి కోనేరు ఒడ్డున మహేష్ స్నానానికి దిగాడు. ప్రమాద వశాత్తూ కాలు జారి నీటిలోకి జారాడు. మహేష్ తో పాటు బంధువులు పూర్నాచారి ఆంజనేయులు స్నానం చేస్తూ కాపాడే ప్రయత్నం చేయగా మహేష్ కి ఈత రాకపోవడం తో మునిగి పోయాడు. పరిసర ప్రాంతాల రైతులు వచ్చి కోనేరులో మహేష్ మృతదేహం ను తీశారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మృతుని తల్లి పోలోజు విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్ నాయక్ తెలిపారు.

'ఎస్సీ వర్గీకరణ పై తాడో పేడో తేల్చుకుందాం'



నిడమనూరు :ఎస్సీ వర్గీకరణ అమలు పై తాడో పేడో తేల్చుకుందాం అని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న అన్నారు. గురువారం మండలం లోని వలబా పురం గ్రామం లో ఎస్సి వర్గీకరణ అమలు చేయాలనీ కోరుతూ ఈ నెల 29న జిల్లా కేంద్రం లో తలపెట్టిన మాదిగ ధర్మ యుద్ధం మహా సభకు సిద్ధం కావాలని ఆ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అసంబ్లీ సాక్షిగా దేశం లో తెలంగాణ లోనే మొదటగా వర్గీకరణ అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట తప్పి వర్గీకరణ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ధర్మ యుద్ధం మహా సభకు మంద క్రిష్ణ మాదిగ హాజరైవుతారని ప్రతి ఒక్కరూ పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఇరుగంటి శ్రీను గోవింద్ రమణయ్య జానయ్య వెంకన్న సత్తయ్య మైసయ్య అశోక్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వర్మీ కంపోస్ట్ యార్డ్ , సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ లను సందర్శించిన కమిషనర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



మున్సిపాల్టీ సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణలో భాగంగా పట్టణంలో నిర్వహిస్తున్న పారిశుధ్య విధానాన్ని అధ్యయనం చేసేందుకు నల్గొండ జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్లు సందర్శించారు.కమీషనర్ %డ% డైరెక్టర్ పురపాలక పరిపాలన శాఖా హైద్రాబాద్ వారి ఆదేశాల మేరకు గురువారం స్థానిక బాలెంల, జమునా నగర్ లోని వర్మీ కంపోస్ట్ యార్డ్ , సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను వారు పరిశీలించారు. ఈసందర్భంగా బాలెంల కంపోస్ట్ యార్డ్‌లో నిర్వహిస్తున్న సెమీ మెకనైజ్డ్ ఎస్ డబ్ల్యు ఎమ్ ప్లాంట్‌ను, డిఆర్సీసీ, బేలింగ్ మెషిన్, కన్వేయర్ బెల్ట్ ,విండ్రో కంపోస్ట్ బెడ్స్ తో పాటు వర్మీ కంపోస్ట్ యూనిట్, విండో కంపోస్ట్ యూనిట్లు, ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ లను సందర్శించారు.అదేవిధంగా జమునా నగర్ లో గల ప్లాస్టిక్ వ్యర్థాల నుండి తయారు అయ్యే ప్లాస్టిక్ టైల్స్, ఇటుకలు, ఆక్యుపెషర్ మ్యాట్‌లు పివిసి పైపుల తయారీకి ముడి పదార్థంగా ఉపయోగించబడు విధానాన్ని వారు పరిశీలించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సెమినార్ లో మున్సిపాల్టీలో నిర్వహిస్తున్న తడిపొడి చెత్త సేకరణ తో పాటు చెత్తను వర్మీకంపోస్ట్ , విండో కంపోస్ట్ చేస్తున్న విధానాన్ని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్లు యూసఫ్, దండుశ్రీను,రామ్ దుర్గారెడ్డి, మున్వర్ అలీ, బాలయ్య, భాస్కర్ రెడ్డి,వీరేంద్ర,డీ.ఇ.సత్యరావు,శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సంఘీభావం తెలపండి

- **పాదయాత్రకు అండగా నిలవండి**

నవతెలంగాణ-తిరుమలగిరి



ప్రత్యేక రాష్ట్రం వచ్చి 10 ఏళ్ల గడచిన ఉద్యమ ఆకాంక్షలు ఇప్పటికీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఉద్యమకారుల పాదయాత్రకు అండగా నిలవాలని కోరుతూ మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ మలి దశ ఉద్యమకారులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో ఎందరో అసువులు బాశారని, ఎందరో విద్యార్థులు తమ చదువుల్ని వదిలేసి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను అంకితం చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని వారికి పింఛన్లు ఇస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నది అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటను ఎందుకో జ్ఞాపకం కూడా చేయడం లేదు. అందుకే తెలంగాణ ఉద్యమం కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులు తొలిదశ మలిదశ ఉద్యమకారులు తప్పనిసరై పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సామ అంజిరెడ్డి, మహిళ ఉద్యమ నాయకురాలు కోతి మాధవి ,ఉద్యమ కారులు పేరాల యాదగిరి,బి. ఏసీ రెడ్డి,రెహమాన్ అలీ ,యాకయ్య,సోమయ్య, ఉదయ్,గఫార్,ప్రవీణ్ కుమార్,వీరనారి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దేశవ్యాప్తంగా పశుగణన

- **జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి కృష్ణ**

నవతెలంగాణ-భువనగిరి

దేశవ్యాప్తంగా 21వ భారత పశుగణన కార్యక్రమం నేటి (ఈనెల 25) నుంచి ప్రారంభించ బడుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.కృష్ణ తెలిపారు. అక్టోబర్ 25న దేశ రాజధానిలో కేంద్ర మత్స్య పశు పాడిపరిశ్రమల మంత్రి రాజీవ్ రంజాన్ సింగ్ ప్రారంభిస్తారని, భారత పశు గణన కార్యక్రమం అక్టోబర్ 25 నుంచి నాలుగు నెలల పాటు అనగా ఫిబ్రవరి 28, 2025 వరకు కొనసాగుతుందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు, 17 మండలాలలోని 421 గ్రామపంచాయతీలలో వాటి అనుబంధ శివారు గ్రామాలలోని అన్ని రకాల పశువుల సంఖ్యను సేకరిస్తారన్నారు. పశు సమర్ధక శాఖకు చెందిన 34 మంది సూపర్వైజర్ల పర్యవేక్షణలో శిక్షణ పొందిన 130 మంది ఎన్యుమరేటర్లు నాలుగు రోజుల పాటు ఇల్లు తిరిగి పశువుల వివరాలు సేకరిస్తారు, పశువుల సంఖ్యతో పాటు వాటి వివరాలు పరిశుపోషకుల సామాజిక ఆర్థిక వివరాలు కూడా సేకరించి, అన్ని వివరాలు అదే రోజున భారత పశు గణన యాపు ద్వారా ఆన్లైన్లో పొందుపరుస్తారని తెలిపారు. పోస్టర్ల ద్వారా ప్రసారమాధ్యమాలు సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కొనసాగించడం జరుగుతుందని, ఏ యే గ్రామాల్లో ఎప్పుడు చేస్తారో కూడా ముందుగానే అక్కడ చెప్పడం జరుగుతుందని, పశు పోషకులు పెంపుడు జంతువులు కలవారు పశుసంవర్ధక శాఖకు సహకరించి సమాచారం ఇవ్వాలని కోరారు.

ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తీన్మార్ మల్లన్నకు వినతి



నవతెలంగాణ-రామన్నపేట

సుమారు తొమ్మిది గ్రామాలకు ప్రమాద కరంగా మారిన ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును ఆపుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ తీన్మార్ మల్లన్న టీం గురువారం హైదరాబాదులో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షులు కళ్లెం ఉపేందర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెం, రామన్నపేట, సిరిపురం గ్రామాల రైతుల నుండి డ్రై పోర్ట్ కంపెనీ పెడతామని చెప్పి రైతులను మోసం చేసి అదాని గ్రూప్ వారు సుమారు 365ఎకరాల భూమిని కొనుగోలు చేశారన్నారు. ఇప్పుడు కాలుష్యం వెదజల్లే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి పూనుకున్నారని ఆయన అన్నారు. తీన్మార్ మల్లన్న టీం ఫ్యాక్టరీ ఏర్పాటును అఖిలపక్షం ఆధ్వర్యంలో తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అప్రాంత ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాకి శ్రీకాంత్, వంశీ రమేష్ తదితరులు ఉన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవలేని అని భువనగిరి పట్టణ సీఐ సురేష్ కుమార్ తెలిపారు. గురువారం పట్టణ కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సెమినార్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాలు వారం రోజులు జరుగుతున్నాయని అన్నారు. ఇంటర్ విద్యార్థులు మొబైల్ వాడకం అవసరానికి వాడుతున్నారని దానిని అరికట్టాలని కోరారు. సైబర్ క్రైమ్ లకు గురికాకుండా జాగ్రత్త వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం దరిపల్లి ప్రవీణ్, దరిపల్లి నవీన్, బాలేశ్వర్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రవణ్ రెడ్డి, అధ్యాపకులు యాకూబ్ ,రామకృష్ణ వీరయ్య, శ్రీకాంత్, మల్లేష్, మోయిన్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దతు ధర పొందాలి

నవతెలంగాణ-చందూరు

రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని ఆర్డీవో సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం చండూరు రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్ పర్సన్ కోడి సుష్మా వెంకన్నతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ వడ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ - ఏ గ్రేడ్ కు 2302, గ్రేడ్ - బి కురూ. 2300, సన్న రకం వడ్లు రూ. 500 బోనస్ ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రవంలో ఎంపీడీఓ పి.రాం రెడ్డి, తాసిల్దార్ దశరథ , ఏవో రేవతి , ఏఈఓ నాగార్జున , సంఘ డైరెక్టర్లు గుండమల్ల శ్రీనివాస్, కట్ట భిక్షం,బోడ ఆంజనేయులు, మొగుదాల దశరథ,చింత శకుంతల, మిట్టపల్లి రాజు,డోలె నర్సాజీ,గిరి సత్తయ్య,అచ్చిన శ్రీనివాసులు,చెరుపల్లి ఆంజనేయులు, బాణవత్ ఘాసిరాం,దుబ్బాక రాములు,సంఘ సిబ్బంది, దోటి వెంకటేష్ యాదవ్ ,అనంత చంద్రశేఖర్, కారింగు రాముర్తి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



నవతెలంగాణ-నేరేడుచర్ల

ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయానిధి అండగా ఉంటుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ శాసనసభ్యులు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మున్సిపాల్టీ పరిధిలో రామాపురం చెందిన నాగమల్ల శ్రీను, టి.మల్లాచారి, సి.స్వప్న, వి.ఉదయ. జీ.వెంకటేశ్వరులు, నిర్మలకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 1,46,000 వేల రూపాయల చెక్కును ఆయన అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ముస్తఫా, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగిలి వెంకటేశ్వర్లు,07 వార్డు ఇంచార్జీ కొదమ గుండ్ల నాగరాజు, కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి హరిబాబు, నాగరాజు, మెండే.జానయ్య ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయని కారణంగా ప్రైవేటు వ్యక్తులు 2300 రూపాయలకు కొనవలసిన ధాన్యాన్ని 1800 కే కొనుగోలు చేస్తున్నారని తద్వారా 400 రూపాయలు రైతులకు నష్టం చేకూరుతుందని అన్నారు.ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తానన్న ప్రభుత్వం ఇవ్వలేదని పేర్కొన్నారు. సిసిఐ కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో పత్తి రైతులు తీవ్రస్థాయిలో నష్టపోతున్నారని అన్నారు. పత్తి మద్దతు ధర 7250 ఉండగా దళారులు రైతుల నుండి 5500 నుండి 6200 వరకే పత్తిని కొనుగోలు చేస్తున్నారని, తద్వారా పంటకు పెట్టిన పెట్టుబడి కూడా వెళ్లక రైతులు అప్పుల కోరల్లో కొట్టుమిట్టాడుతున్నారని తెలియజేశారు.కేసీఆర్ ప్రభుత్వంలో రైతే రాజుగా ఉన్నాడని రైతులకు పెట్టుబడి సాయం సరైన టైంలో అందడం వలన రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే రైతుల బాధను అర్థం చేసుకొని సీసీఐ కేంద్రాలను ప్రారంభించి దళారుల బారి నుండి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సిమెంట్ ఫ్యాక్టరీ రాకుండా చేస్తే రానున్న ఎన్నికల్లో మేము పోటీ చేయం

- **తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ**
- **ఫ్యాక్టరీ నిలుపుదల చేసే విధంగా ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు బాధ్యత తీసుకోవాలి**
- **మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



నవతెలంగాణ-రామన్నపేట

యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కాకుండా కాంగ్రెస్ చేస్తే అక్కడున్న 7, 8 గ్రామాల్లో రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీలో పెట్టమని, కాంగ్రెస్ వారినే ఏకగ్రీవం చేస్తామని స్థానిక మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రజాభిప్రాయ సేకరణ స్థానికుల ప్రజల నుండి కాకుండా వేరే ప్రాంతాల నుండి వ్యక్తులను తీసుకొచ్చి అభిప్రాయం తీసుకున్నారని ఆరోపించారు. ప్రజాభిప్రాయ సేకరణను తూతూ మంత్రంగానే నిర్వహించారనివిమర్శించారు. నకిరేకల్ నియోజకవర్గానికి రెండుసార్లు ప్రాతినిధ్యం వహించిన తాను అభిప్రాయం తెలపడానికి వస్తున్న సందర్భంలో మార్గమధ్యంలో అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పారన్నారు. ఆదానితో ఒప్పందాలు చేసుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతోనే ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువల మధ్య కాలుష్యకారక ఫ్యాక్టరీ కడుతున్నారని ఆయన అన్నారు. అంబుజ సిమెంట్ కంపెనీ కట్టకుండా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి వెళ్లి నిలుపుదల చేసే విధంగా బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కిల్ డెవలప్ మెంట్ పేరుతో 100కోట్లు తీసుకుండు, మీ ముఖ్యమంత్రి అందుకే ఈ కంపనీ ఏర్పాటు కు కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా సహకరిస్తున్నదన్నారు. గోనెసంచులో డబ్బులు తీసుకొని ఇలాంటి కాలుష్య కంపనీని మన ప్రాంతంలో పెట్టిస్తున్నారన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూల్చి, పెద్ద పెద్ద భవనాలు కట్టి ఆధానికి అప్ప చెప్పడానికేనన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, మాజీ సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, దోమల సతీష్, గొరిగే నరసింహ, బాలగోని నరసింహ, చిన్న స్వామి, బాలగోని రాజు, నాయకులు కూనూరు ముత్తయ్య, మిర్యాల మల్లేష్, బొడ్డు ఆల్లయ్య, జాడ సంతోష్, అమేర్ బుర్ర శ్రీశైలం, కల్లూరి నరేష్, భాసాని రాజు, సత్తయ్య, బాలగోని శివ తదితరులు పాల్గొన్నారు.

గుట్ట ఇన్‌చార్జ్ తహసీల్దార్‌ని సస్పెండ్ చేయాలి

- **లంచం తీసుకొని అక్రమ మ్యూటేషన్‌కు సహకరిస్తున్నాడంటూ యాదగిరిపల్లి వాసుల ఆరోపణ**



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట ఇన్చార్జ్ తహశీల్దార్‌గా ఉన్న వ్యక్తి తమ గ్రామానికి చెందిన వివిధ కులాల వారి భూమిని ఇతర వ్యక్తులకు అక్రమ మ్యూటేషన్ చేసేందుకు ప్రయత్నిస్తున్నానని యాదగిరిపల్లి వాసులు ఆరోపించారు గురువారం అక్రమమ్యూటేషన్‌ను నిరసిస్తూ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో దండు విజయలక్ష్మి అనే మహిళ 152 సర్వే నెంబర్‌లో నాలుగు ఎకరాల 21 గుంటల భూమిని వేముల రామకృష్ణ వేముల ప్రకాష్‌ల నుండి కొనుగోలు చేసి 1999లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. తదనంతరం ఆ మొత్తం భూమిని ఆరుగురు వ్యక్తులకు వివిధ డాక్యుమెంట్ల ద్వారా అమ్మకాలు చేశారన్నారు. ఆమె గ్రామస్తురాలు కాదని కేవలం కొనుగోలుదారు మాత్రమేనన్నారు. ఆమె పేరు పై ప్రస్తుతం రెండు ఎకరాల భూమి రెవెన్యూ రికార్డుల పొరపాట్ల వల్ల వస్తుండటంతో ఆ భూమిని స్థానిక ఇన్చార్జ్ తహసిల్దార్ ఆమె పేరుపై మ్యూటేషన్ చేసేందుకు ఆర్డీవోకు ప్రపోజల్ పంపారని ఆరోపించారు. గతంలో కూడా ఈ భూమిని మ్యూటేషన్ చేయాలని గత తహసిల్దార్ విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఇన్‌చార్జ్‌గా వచ్చిన తహసిల్దార్‌కు ఆ భూమి పై అంత ప్రేమ ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆ మ్యుటేషన్‌ను రద్దు చేయాలని ఇంచార్జ్ తహశీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు కౌన్సిలర్ బూడిది సురేందర్ సీస విజయలక్ష్మి కృష్ణ గ్రామస్తులు పాపట్ల నరహరి, శిఖ శీను, రాకల రాజు, బాలకృష్ణ, రామచందర్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-చింతపల్లి



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తూ, శాసన మండలికే వన్నెతెచ్చిన అల్గుబెల్లి నర్సిరెడ్డికి వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి, కోట్ల యాదగిరి కోరారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం చింతపల్లి పాఠశాలలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ నమోదు ఆన్లైన్ ద్వారా త్వరితగతిన పూర్తి చేసుకోవాలని వివిధ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు డి.సుందరయ్య ఆనంద్ కుమార్, శ్రీధర్ రావు ఏడుకొండలు, సంధ్యారాణి భాగ్యమ్మ,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు అభిలాష్ వెంకట్ రెడ్డి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శ్రీపతి వాసవి పాల్గొన్నారు.

అర్ధశతాబ్ది ఉత్సవ సభకు తరలిన పీడీఎస్‌యూ పీవైఎల్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విద్యార్థి సమస్యల పరిష్కారం కొరకు పీడీఎస్‌యు అర్ధ శతాబ్దోత్సవ సభలకి ఆలేరు మండల కేంద్రం నుండి పిడిఎస్‌యూ సభ్యులు గురువారం తరలి వెళ్లారు. గత నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో, పీడీఎస్‌యు చరిత్ర, ప్రాముఖ్యత పీడీఎస్‌యును ఏర్పాటు చేసిన జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్ తదితర ప్రగతిశీల విప్లవ విద్యార్థి సంఘం నాయకులు చేసిన విద్యార్థి పోరాటాలు, వారి త్యాగాల, స్మృతులను స్మరించుకున్నారు. గురువారం అర్ధ శతాబ్ది ఉత్సవ సభను హైదారాబాద్ ఉస్మానియా ఠాగూర్ ఆడిటోరియం లో నిర్వహిస్తున్నందున సభ విజయవంతం చేయడానికి ఆలేరు నుండి పూర్వ, ప్రస్తుత విద్యార్థులు హైదారాబాద్ కు కదిలారని పూర్వ విద్యార్థి నాయకులు బేజాడి కుమార్,గడ్డం నాగరాజు, ఆర్.ఉదయ్, మామిడాల ప్రవీణ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, సహదేవ్, సిద్దేశ్వర్, శ్రీకాంత్,ఇ. శ్రీను, కుమారస్వామి, ఎం.మహేష్, మధు, వెంకటేష్, ఆకుల కృష్ణ, మోతిలాల్, నేరేడు స్వామి , నాగరాజు, తమ్మడి అంజయ్య బాల్ రాజు, మురలి, మధుసూధన్ పాల్గొన్నారు.

ఘనంగా కౌన్సిలర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట 11వ వార్డ్ కౌన్సిలర్ తాళ్లపల్లి నాగరాజు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ పలువురు మిత్రులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేశారు. ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తనని దీవించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు జర్నలిస్ట్ భువనగిరి శ్రీనివాస్, బరిగే శ్రీనివాస్, ఆరుట్ల కిషోర్, బందారపు మల్లేష్, డాక్టర్ నర్సింహా, పాండరి, రాజు, కాశీ, అజయ్, కొన్నే వెంకటేష్, మిర్యాల దుర్గాప్రసాద్, సుడుగు శ్రీనివాస్ రెడ్డి ,నీల పోశెట్టి, నరేందర్ పాల్గొన్నారు.

'భూమికి బదులు భూమి ఇవ్వండి'

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ట్రిబుల్‌ఆర్ బాధితులు చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి తహసిల్దార్ హరికృష్ణ సమక్షంలో గురువారం తహశీల్దార్ కార్యాయంలో భూసేకరణ కార్యక్రమం నిర్వహించారు. నేలపట్ల, తంగడపల్లి గ్రామస్తులు ట్రిబుల్ ఆర్ కోసం భూ సేకరణ పత్రాలను రెవెన్యూ అధికారులకు ఇవ్వకుండా బహిష్కరించారు. రైతులు భూములు ఇవ్వడానికి మొగ్గు చూపకపోవడం, మార్కెట్ ధర కంటే తక్కువ రేటు ఇస్తుండడంతో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దివీస్ ఫార్మా కంపెనీ వలన తమ భూములు లాక్కుంటున్నారనీ, కనుక బహిరంగ మార్కెట్ రేటు ఇచ్చినట్లయితే భూమికి భూమి ఇచ్చినట్లయితే మేము ట్రిబుల్ ఆర్ కు భూమి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, ట్రిబుల్ ఆర్ భూముల సేకరణ పారదర్శకంగా లేదనీ ఆర్‌డిఓ ఎదుట వాపోయారు. బడా బాబుల ఫార్మా కంపెనీల కొరకు అలైన్మెంట్ అనుకూలంగా మారుస్తూ, రైతుల భూములపై ట్రిబుల్ ఆర్‌ను మళ్లిస్తున్నారని అన్నారు.కనుక దీని వెంటనే అలైన్మెంట్ రాష్ట్రమంతా ఒకే విధంగా ఉండేటట్లుగా ప్రతిపాదించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ట్రిబుల్ ఆర్ బాధితులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దబ్బటి రాములు గౌడ్ చింతల దామోదర్ రెడ్డి బోరం ప్రకాష్ సందగళ్ళ మల్లేస్ గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి చింతల సుధాకర్ రెడ్డి చింతల ప్రభాకర్ రెడ్డి జాల శ్రీశైలం పబ్బు శివ గౌడ్ ఎసి రెడ్డి దామోదర్ రెడ్డి వెంకటేశం నరసింహ మల్లయ్య లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఆపద్బాంధవ్ ఫౌండేషన్ సభ్యులు 15 మంది రక్తదానం

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, గురువారం జరిగిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో నార్కట్‌పల్లికి చెందిన ఆపద్బాంధవ్ ఫౌండేషన్ నుండి 15 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, ఆపద్బాంధవ్ ఫౌండేషన్ అధ్యక్షులు పంజాల శశి కుమార్ ఉపాధ్యక్షులు పొట్టపంగి గణేష్, రవీందర్, రామోజు శ్రీకాంత్, బజ అరుణ్, జక్కుల స్వప్న, అరవింద్, ప్రహలాధ్, డేవిడ్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి హక్కుల సాధన కోసం శివ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

విద్యార్థి హక్కుల సాధన కోసం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి యాసరాణి శివ చేసిన పోరాటస్ఫూర్తిని కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి , ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మణికంఠ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సంతాప సభకు వారు ముఖ్యఅతిథిగా హాజరై శివ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశనుండే విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలపై అనేక ఉద్యమాలు నిర్వహించి విద్య రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన విద్యార్థి ఉద్యమ నాయకుడు శివ అని కొనియాడారు . మండలంలోని పలు సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేపట్టిన ఉద్యమాలలో శివ కీలక పాత్ర పోషించే వారిని గుర్తు చేశారు . ఆయన మృతి విద్యార్థి ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఆ కుటుంబానికి సీపీఐ(ఎం) ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్ , మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను , వేముల లింగస్వామి , సాగర్ల మల్లేష్ , మిర్యాల భరత్ , యాట యాదయ్య , డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్టా లింగస్వామి , యాటరాజు , యాట గణేష్ , శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

జాతి నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి

- **ఎంజీ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్**



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, 31వ ఆంధ్ర, తెలంగాణ బెటాలియన్ సహకారంతో ఇంజనీరింగ్ విద్యార్థులకు నేషనల్ క్యాడేట్ కార్ప్‌లో రాత పరీక్ష, దేహదారుడ్యా పరీక్ష ద్వారా ఎంపికలు నిర్వహించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి అధ్యక్షతన, ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్, 31వ బెటాలియన్ అధికారులు కల్నల్ లక్ష్మారెడ్డి, ఎల్ మాధవరావులతో కలిసి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపికైన 36 మంది విద్యార్థులకు ఎన్‌సీసీ ఉద్దేశాలు, లక్ష్యాలు, కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన యువత స్వతంత్ర లక్షణమని, జాతి నిర్మాణంలో వారి పాత్ర అత్యంత కీలకమన్నారు. విద్యార్థి దశ నుండే తమను తాము మలుచుకుంటూ జాతి నిర్మాణంలో పరిపూర్ణ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 31వ బెటాలియన్ కల్నల్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే 1.30 లక్షల యువ వాలంటీర్లు కలిగిన సంస్థగా దేశవ్యాప్తంగా 17 డివిజన్లో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో, అత్యవసర సేవలం దించడంలోనూ ముందుంటుంది అన్నారు. రాబోవు రోజుల్లో మరొక యూనిట్ ద్వారా 40 మంది క్యారడేట్ లను ఎంజీయూ నుండి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంజీయూ విభాగానికి అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్గా డా మచ్చేందర్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్సీ కళాశాల క్యాడేట్స్ ద్వారా అందించిన గాడ్ ఆఫ్ ఆనర్ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ సుధారాణి, రేఖ, హరీష్ కుమార్, శ్రీనివాసరెడ్డి, బెటాలియన్ అధికారులు జగన్నాథం, మల్కప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దాలి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడి పాఠ్యప్రణాళికలో మార్పుల అనుగుణంగా బోధన కోసం బీఈడీ అధ్యాపకులు, యాజమాన్యాలకు గురువారం ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి అధ్యక్షతన జరిగిన శిక్షణ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆచార్యులు శంకర్, సునీత, లలిత, దుర్గేషంలు బోధన, మూల్యాంకనం, ఇంటర్నల్, అసైన్మెంట్స్, రికార్డులు, బోధనలో ఐటి, కృత్రిమ మేధా వినియోగంపై అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉప కులపతి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులను తద్వారా జాతి నిర్మాణానికి బీఈడీ విద్య దోహదపడు తుందన్నారు. బాధ్యతగా భావించి నాణ్యమైన మానవ వనరులను దేశానికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఓఎస్డీ, ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, జయంతి, సరిత, బీఈడీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకులో మోసం జరిగిందని ఫిర్యాదు



నవతెలంగాణ-కట్టంగూరు

మండలంలోని పామనగుండ్ల గ్రామంలో ఉన్న ఆర్పీ పెట్రోల్ బంకులో మోసం జరిగిందని చింతా శరత్ కుమార్ ఆన్లైన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై రవీందర్ గురువారం తెలిపారు. సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. నార్కెట్‌పల్లి మండలం తొండ్లవాయి గ్రామానికి చెందిన చింత శరత్‌కుమార్ ఈనెల 23 బుధవారం ఏపి 07 ఎఫ్ఆర్ 3533 అనే కారులో వచ్చి ఫుల్ ట్యాంక్ చేయమని కోరగా సిబ్బంది 42 లీటర్లు ఫిల్ చేశారని తన కారు ట్యాంకు కెపాసిటీ 35 లీటర్లని చెప్పిన వినకుండా డబ్బులు చెల్లించాలని చెప్పడంతో బంకు యాజమాన్యం వివేక్‌కు ఫోన్ చేసి తనకు జరిగిన మోసం గురించి చెప్పగా అతను ఎటువంటి చర్య తీసుకోకపోగా సిబ్బంది తనని దుర్భాషలాడి బెదిరించినారని బాధితుడు ఆన్లైన్లో ఫిర్యాదు చేశాడు. బంకు యజమాని వివేక్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇరువురిపై కేసు నమోదు..

మండలంలోని పామనగండ్ల గ్రామం 65వ జాతీయ రహదారి పక్కనే ఉన్న ఆర్పీ పెట్రోల్ బంక్‌లో పెట్రోలు విషయంలో జరిగిన గొడవ పై ఇరువర్గాలు ఇచ్చిన. ఫిర్యాదు మేరకు గురువారం ఇరుపురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ నెల 23న వి 07 ఎస్ఆర్ 3583 నెంబర్ గల కారులో వచ్చిన చింత శరత్ కుమార్ అనే వ్యక్తి తన కారులో పెట్రోల్ను ఫుల్ ట్యాంక్ చేయమని సిబ్బందికి చెప్పారు. బంక్ సిబ్బంది కారులో 42 లీటర్ల పెట్రోలు కొట్టి డబ్బులు అడగగా తన కారు ట్యాంక్ కెపాసిటి35 లీటర్లని 42 లీటర్లు ఎలా కొడతారని సిబ్బందిని బూతులు తిట్టి దౌర్జన్యం చేశారని బంక్ సూపర్‌వైజర్ గుడుగుంట్ల జానయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు యజమాని శరత్ కుమార్‌తో పాటు మరో వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సామనగుండ్ల పెట్రోలు బంక్ తనిఖీ

బంక్ ను తనిఖీ చేస్తున్న తూనికలు కొలతల జిల్లా అధికారి రామకృష్ణ

కట్టంగూర్ మండలంలోని సామనగుండ్ల గ్రామంలో గల ఆర్పి పెట్రోల్ బంకు గురువారం జిల్లా తూనికలు కొలతల అధికారికి రామకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగిదారుడు తన వాహనంలో ట్యాంక్ కెపాసిటికి మించి పెట్రోలు డెలివరీ చేసి ఇంక్ యాజమాన్యం మోసం చేస్తుందని ఆరోపించిన ఫిర్యాదు మేరకు తనిఖీ చేసినట్లు తెలిపారు. బంకులో ఉన్న పంపుల డెలివరీ తనిఖీ చేయగా అంతా సక్రమంగా ఉందని తెలిపట్లు పేర్కొన్నారు. కంపెనీ డిక్లేర్ చేసిన ట్యాంక్ కెపాసిటితో అదనంగా గాలి కోసం కొంత స్పేస్ కెటాయించటం జరుగుతుంది వాహనం యొక్క ట్యాంక్ కెపాసిట్ ద్వారా చర్యలు తీసుకోలేమని తెలిపారు. వినియోగదారులు అనుమానం వచ్చిన వెంటనే బంక్ యాజమాన్యాన్ని 5 నుంచి 20 లీటర్ల వరకు క్యాన్ తో డెలివరి చేసి చూపించాలని కోరవచ్చని తెలిపారు. బంక్ యాజమాన్యం వినియోగదారులకు ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే నివృత్తి చేయాలని సూచించారు. ఆయన వెంట సివిల్ సప్లయ్ డీటీ రాచకొండ జ్యోతి ఉన్నారు.

రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాలో జమ చేయండి



- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల**

నవతెలంగాణ-నకిరేకల్

రైతులకు రైతు భరోసా వెంటనే వారి ఖాతాలలో జమ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ దోరేపల్లి ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ వల్ల రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. బ్యాంక్ అధికారులు రైతులకు సరైన సమాధానం చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్బీసీ ప్రకారంగా 4 5 లక్షల మందికి 49 వేల కోట్లు మాఫీ చేయాల్సి ఉండగా కేవలం 22 లక్షల మందికే పరిమితం న్యాయం అనిపించుకోదన్నారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ 2 లక్షలకు పైనున్న రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పొలిటికల్ మైలేజ్ కోసం అధికార పార్టీ 2 లక్షల రుణమాఫీ అయినట్లు ప్రకటించగా ప్రభుత్వం 17,700 వేల కోట్లు మాత్రమే చెల్లించిందన్నారు. మంగళపల్లి గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా మర్రి ఎల్లయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య, పైల లింగయ్య, బోస్క యేసు, అంతటి వెంకటయ్య, లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఉద్యోగలను మానసికంగా వేధిస్తున్న.. ఎంపీడీవో

- **ధర్నా నిర్వహించిన ఉద్యోగులు**



నవతెలంగాణ -అర్వపల్లి

ఎంపీడీఓ అటెండర్ నుండి మొదలుకొని పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాల ఉద్యోగులు కంప్యూటర్ ఆపరేటర్స్ చివరకు ఉపాధి హామీ ఉద్యోగులతో సహా అందరినీ మానసికంగా వేధిస్తూన్నాడని ఉద్యోగులంతా కలిసి గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ మండల ఎంపీడీవో గా పనిచేస్తున్న పవన్ కుమార్ తమను వేధిస్తున్నారని, ఆయన కింద తాము పనిచేయలేమని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల క్రితం ఎంపీడీవోగా విధుల్లో చేరిన ఆయన ఆయన కింది స్థాయి ఉద్యోగులను మానసికంగా వేధిస్తున్నాడన్నారు. ఈ విషయంపై గతంలో సీపీఓ కు మామూలుగా వివరించామన్నారు. ఈజీఎస్ ఉద్యోగిని వేధించాడని, అటెండర్ విధవ కావడంతో తనకు ఎదురు పడకూడదని, మరో మైరో మహిళా ఉద్యోగులను క్షేత్రస్థాయిలో విధులకు వెళ్లినప్పుడు వీడియో కాల్ చేయమనడం, వీడియో కాల్ చేయకపోతే ఇబ్బంది పెట్టడం వంటి చేస్తున్నాడని ఆరోపించారు. మహిళలు తన ఆఫీసులోకి వచ్చేటప్పుడు ఫోన్ తీసుకురావద్దని చెప్పాడన్నారు. ఉద్యోగులంతా ధర్నా నిర్వహించడంతో జెడ్పీ సీఈవో ఆదేశానుసారం డిప్యూటీ సీఈవో బి శిరీష ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉద్యోగులంతా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.డిప్యూటీ సీఈవో శిరీష విలేకరులతో మాట్లాడుతూ జెడ్పీసీఈఓ ఆదేశానుసారం వచ్చానని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నానని వివేదికను అందజేస్తామని తెలిపారు.

ఫొటోగ్రాఫర్ నాగయ్యకు పలువురు నివాళ్లు



- **ఎమ్మెల్యే లక్ష, ఎన్బీఆర్ ఫౌండేషన్ 25 వేలు ఆర్థిక సహాయం**

నవతెలంగాణ-మిర్యాలగూడ

రోడ్డు ప్రమాదం గురై చికిత్స పొందుతూ మృతి చెందిన ప్రెస్ ఫొటోగ్రాఫర్ నాగయ్యకు గురువారం పలువురు నివాళులర్పించారు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాగయ్య మృతదేహంపై పూలమాలు వేసి నివాళులర్పించి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఆ కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ రూ. 25 వేలు ఆర్థిక సాయం చేశారు రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాగయ్య మృతదేహానికి పూలమాలనేసి నివాళులర్పించి రూ.10 వేలు సాయం చేశారు. అదేవిధంగా రూరల్ ఎస్సై లోకేష్ కుమార్ 5 వేలు ఆర్థిక సాయం చేశారు. వీరితో పాటు మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, మాధర్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు సైదులు యాదవ్, జర్నలిస్టులు ఫోటోగ్రాఫర్లు సంతాపం ప్రకటించారు బుధవారం సాయంత్రం నాగయ్య అంత్యక్రియలు పూర్తయ్యాయి.

కొత్తవ్యక్తుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: ఎస్సై

నవతెలంగాణ-త్రిపురారం

నగలకు మెరుగు పెడతామని వచ్చిన వారికి పుస్తెలతాడు కరగబెట్టి మోసం చేసిన ఘటన త్రిపురారరం మండలం లక్ష్మీపురం గ్రామంలో జరిగినదని ఎస్ఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మిపురం పంచాయతీ పరిధిలోని కామారెడ్డికి చెందిన కొంగరి సునీత (40) ఇంటి వద్ద ఉండగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వారి ఊరికి వచ్చి తమ వద్ద ఉన్న రసాయనాలలో బంగారమును మెరుగు పెడతామని చెప్పగా ఆమె తన వద్ద ఉన్న బంగారు పుస్తెల తాడును ఇవ్వడం జరిగింది. వారిద్దరి మాటలు నమ్మి వారికి ఇవ్వగా ఆ సమయమున వారిద్దరు తమ వద్ద ఉన్న రసాయనాలలో ఆమె యొక్క బంగారు పుస్తెల తాడును ముంచి ఆమె యొక్క తాడును తిరిగి ఆమెకు ఇచ్చారు. ఆమె తన యొక్క బంగారు పుస్తెల తాడు చూసుకొనగ ఆమె బంగారు పుస్తెల తాడు 6 గ్రాముల బరువు తక్కువగా ఉందని అనుమానం రావడం ఆమె వారిద్దరి మోసపూరిత మాటలు నమ్మి వారిద్దరి చేతులలో మోసపోయానని గ్రహించి, ఆ తర్వాత ఆమె తన బంగారమును వారు దొంగలించుకొని పోయినారు అని కొంగరి సునీత దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం వెంటనే ఆపాలి



నవతెలంగాణ-చింతపల్లి

అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం వెంటనే ఆపాలని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, బహుజన ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిన డాక్టర్ అంబేద్కర్ ట్యాంక్ బండ్ వద్ద నున్న డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ జరుగుతున్న ప్రహరీ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని అన్నారు. ఆందోళన చేస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ జి చెన్నయ్య కో చైర్మన్ లు బూర్గులవెంకటేశ్వర్లు, గోపోజు రమేష్ బాబు, కాదారం వినయ్ కుమార్, పుణ్య భాను,మంత్రి నరసింహయ్య, బేర బాల కిషన్, ఆవుల సుదీర్, తాలుక అనిల్ కుమార్, యస్ నాను మద్దతు తెలిపారు. అనంతరం పోలీసు అధికారులు, మున్సిపల్ అధికారులు అక్కడికి వచ్చి చర్చలు జరిపి ఒకటి రెండు రోజుల్లో మున్సిపల్ కమిషనర్ దళిత సంఘాల ప్రతినిధుల తో సమావేశమై వారి సూచనలు సలహాలు తీసుకున్న తరువాత నే పనులు ప్రారంభిస్తామని చెప్పటంతో ఆందోళన విరమించారు.

సాగర్‌కు రెండు లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జున సాగర్ జలాసానికి గురువారం శ్రీశైలం నుండి వస్తున్న వరద నీరు పెరగడంతో తెల్లవారుజాము నుండి సాగర్ డ్యామ్ గేట్లను ఎత్తి దిగువనకు నీటిని విడుదల చేస్తున్నారు. డ్యామ్ గేట్లను మూసివేసిన 24 గంటలలోపే ఎగువ నుండి వస్తున్న వరదనీరు పెరుగుతూ ఉండడంతో ఈ సీజన్లో ఐదోసారి డ్యాం గేట్లను మరోసారి ఎత్తారు. ప్రస్తుతం సాగర్ జలాశయానికి శ్రీశైలం నుండి 210643 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుకుంటుంది. ఇది మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సాగర్ జలాశయంలో 590 అడుగుల పూర్తిస్థాయి నీటిమట్టం ఉంది.



ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వానకాలం ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన తన చాంబర్లో జిల్లా పౌరసరఫరాల అధికారులు, మార్కెటింగ్ ,డిఆర్డిఏ, సహకార, వ్యవసాయ శాఖ అధికారులతో ధాన్యం సేకరణ సమస్యలపై సమీక్షించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులను తగినంతగా ఉంచాలని, అలాగే ఇతర సౌకర్యాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అంతేకాక శుక్రవారం మధ్యాహ్నం లోగా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల గ్రేడింగ్ పూర్తి చేయాలని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, జిల్లా సహకార శాఖ అధికారి, తదితరులు హాజరయ్యారు.

బీఆర్ఎస్ నాయకుల మాటలు సరియైనవి కావు

- ఎండి.యూసఫ్ జాని

నవతెలంగాణ-కేతపల్లి

కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వార్యులు రేవంత్ రెడ్డిని, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిల పైన బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు సరైనవి కావు అని టీ పి సీసీ ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి.యూసఫ్ జాని అన్నారు. గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు, ఓటర్లు మూసి లో కలిపినా పాతాళానికి తొక్కిన కూడా బీఆర్ఎస్ నాయకులకు సిగ్గు రాలేదని ఎలా మాట్లాడాలో తెలియటం లేదు అని, అధికారం కోల్పోయి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు పిచ్చులు లేసి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ తెలంగాణలో నల్గొండ జిల్లాలో ఒక బ్రాండ్ ఐదు సార్లు ఎమ్మెల్యే ఒకసారి ఎంపీ రెండు పర్యాలు మంత్రిగా ఎనలేని సేవలు అందించారని తెలిపారు.నల్గొండ జిల్లావిద్యార్థులకు బడుగు బలహీన పేద ప్రజలకు ఎంతో సహాయ సహకారాలు అందించి ప్రజల కన్నీళ్లు తుడుస్తు జిల్లాని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కో మిటీ రెడ్డి బ్రదర్సలను విమర్శించే స్థాయి, అనుచిత వ్యాకలు చేసే స్థాయిబీఆర్ఎస్ పార్టీ కు లేదని పేర్కొన్నారు.

శ్రీనివాస రామానుజన్ సేవలతో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు

- ఉపకులపతి ప్రొఫెసర్ కాజా అల్తాఫ్ హుస్సేన్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

శ్రీనివాస రామానుజన్ సేవలతో ప్రపంచ పటంలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని ఎంజి యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కాజా అల్తాఫ్ హుస్సేన్ గణిత శాఖ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం , తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో గురువారం జాతీయ గణిత దినోత్సవ ఉత్సవాల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత విభాగాధిపతి, సమన్వయకర్త డా. మద్దిలేటి పసుపుల అధ్యక్షతన నిర్వహించిన జాతీయ సమావేశంలో ఉపకులపతి ప్రొఫెసర్ కాజా అల్తాఫ్ హుస్సేన్ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థులను , అధ్యాపకులకు శ్రీనివాస రామానుజన్ సేవలను వివరించారు. రామానుజన్ చేసిన గణిత రచనలు ప్రపంచ పటంలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపుని ఇచ్చాయన్నారు. యావత్ జాతికి గర్వకారణమైన మహానుభావులను ఆదర్శంగా తీసుకొని విద్యలో మరియు పరిశోధనలో రాణించాలని ఆశించారు. ఈ జాతీయ సమావేశానికి ప్రధాన వక్తగా హాజరైన డాక్టర్ కొల్లోజు పనింద్ర ' గణిత శాస్త్ర అధ్యయనంలో ఆధునిక పోకడలు , శాస్త్ర, సాంకేతిక రంగంలో గణిత పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వివరించారు. క్విజ్ వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల డీన్ ప్రొఫెసర్ వసంత, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. ప్రేమ్ సాగర్, కన్వీనర్ డా. జి ఉపేందర్ రెడ్డి, కో కన్వీనర్ డా.హైమావతి, మరియు అధ్యాపకులు డా. ఏ శ్రీనివాస్ డా.కిరణ్ కుమార్ డా. ఎం రామచంద్రు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ మంచినీటి సహాయకుల శిక్షణ

నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మిషన్ భగీరథ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఏఈఈ వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత, డి ఈ పద్మావతి, ఎంపీడీవో నాగవేణి, ఏఈఈ వెంకటరమణ మాట్లాడారు.

ప్రజలు ఓడించిన గాదరి కిషోర్‌కు బుద్ధి మారలేదు

నవతెలంగాణ-నకిరేకల్

తుంగతుర్తి నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికలలో గాదరి కిషోర్ ను నియోజకవర్గ ప్రజలు ఓడించిన ఆయన బుద్ధి మారలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ విమర్శించారు. గురువారం నకిరేకల్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చిరుమర్తి లింగయ్య ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అదాని సిమెంట్ కంపెనీకి భూముల కేటాయింపుకు సహకరించింది ఆయన కాదా అని ప్రశ్నించారు. ఇదేమి తెలియకుండా గాదరి కిషోర్ ఇష్టానుసారంగా మాట్లాడటం చూస్తే ఆయనకు పిచ్చి లేసిందని, వెంటనే ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స చేయించాలని సలహా ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై గాదరి కిషోర్ చేస్తున్న పరుష పదజాలాన్ని వెంటనే మానుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి, ఎండి యూసుఫ్, సిహెచ్ రాజశేఖర్, ఒంటెపాక నక్షత్, ఎన్ మహేష్, పి సతీష్, సూరి పాల్గొన్నారు.

'గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకోవాలి'

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకో కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి హెచ్చరించారు గురువారం మండల కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతున్న భాషను సరి చేసుకోవాలని లేకపోతే ప్రజలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తిరగనివ్వరని ప్రజాస్వామిక బద్ధంగా 2023 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తుంగతుర్తి నియోజకవర్గం లో భారీ ఓటమి చెందిన నీవు మతిస్థిమితాన్ని కోల్పోయి ఏమీ మాట్లాడుతున్నావో అర్థం కాని పరిస్థితిలో ఉన్నావు భాష మార్చుకోకపోతే తగిన బుద్ధి ప్రజలే మరోసారి చెపుతారని గుర్తు చేశారు... ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ,జిల్లా కాంగ్రెస్ నాయకులు తీగల గిరిధర్ రెడ్డి కట్ట మల్లారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు తోనకనూరి సైదులు గౌడ్ బాణాల సుదర్శన్ రెడ్డి బొడ్డుపెల్లి అంజయ్య పసుల అశోక్ యాదవ్ ,భూరెడ్డి మధుసూదన్ రెడ్డి,గుగులోతు కృష్ణా నాయక్, ముడ్ శంకర్ నాయక్, బండపల్లి సాగర్, సజ్జన్ నాయక్, లింగాల రామచంద్రయ్య, పసుల వెంకన్న, శ్రీనాథ్, పాల్వాయి పరుశరాములు , బంటు బద్రీ బొల్క సైదులు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

మద్దిరాల : రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ తన మాటలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్తా క్రిష్ణమూర్తి డిమాండ్ చేశారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్రమ ఇసుక దందా తో వేలా కోట్లు సంపాదించిన కిశోర్ కుమార్ తన స్థాయిని మరచి మాట్లాడుతున్నాడని హంకారంతో విర్రవేగిన కిశోర్ కుమార్ కు ప్రజలు సరైన బుద్ధి చెప్పిన ఇంకా మార్పు రాలేదని అన్నారు.కిశోర్ కుమార్ మా నాయకుడు వెంకట్ రెడ్డి కి క్షేమాపన చెప్పకుంటే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండలంలో తిరగనియ్యారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నలమాస ఉపేందర్, సుల్తాన్ నరేష్, మల్లారపు కాశయ్య, కసనబోయిన లింగమూర్తి, శేఖర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డిని విమర్శించే అర్హత గాదరి కిషోర్‌కు లేదు

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి గాదరి కిషోర్‌కు లేదని, బే షరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... నాడు ప్రత్యేక తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసి పోరాడిన నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, కిషోర్ కుమార్ తన స్థాయిని మరిచి మాట్లాడడం సమంజసం కాదన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని లూటి చేశారే తప్ప ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదని విమర్శించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కిషోర్ కుమార్ హయాంలో జరిగిన గొర్ల పంపిణీ, దళిత బంధు, వంటి అవినీతిని మొత్తం వెలికి తీస్తామని అన్నారు.తొమ్మిదిన్నర ఏళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. మూసిని ఎందుకు శుద్ధి చేయలేదో ప్రజలకు తెలియజేయాలన్నారు.గత ప్రభుత్వంలో మూసి ప్రక్షాళనకు విడుదల చేసిన వేల కోట్ల నిధులను ఏం చేశారో చెప్పాలని అన్నారు.మూసి ప్రక్షాళనకు ముడుపులు తీసుకున్నది మీరు.. ప్రక్షాళన చేస్తున్నది మేము అని అన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు మిట్టగడుపుల అనోక్,కలకోట్ల మల్లేష్,కటకం వెంకటేశ్వర్లు,బొంకూరి నాగయ్య, జనార్ధన్, మాచర్ల అనిల్, మధు, సుమన్, రమేష్, శ్రీను, జటంగి లింగయ్య, అవిలయ్య, భూక్య మధు, తదితరులు పాల్గొన్నారు.

సందీప్ కుమార్‌కు సర్దార్ వల్లభాయ్ వటేల్ జాతీయ పురస్కారం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

సూర్యాపేటకు చెందిన హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ సింధు ఆర్ట్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షుడు దైద వెంకన్న మిర్యాలగూడకు చెందిన సామాజిక సేవకుడు, ప్రకృతి ప్రేమికుడు అవిరెండ్ల సందీప్ కుమార్‌కు సర్దార్ వల్లభాయ్ వటేల్ జాతీయ వురస్కారాన్ని అందిస్తున్నట్లు గురువారం తెలిపారు. నందీప్‌కుమార్ మిర్యాలగూడలోని పేదలకు అన్నదానాలు, దుప్పట్ల పంపిణీ, వర్యావరణ పరిరక్షణకు లక్ష విత్తనాలు చల్లి మొక్కలను నాటుతున్నందున ఈ వురస్కారానికి ఎంవిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ మిత్రుల సహకారం వల్ల తనకు ఈ పురస్కారం లభించిందని, తనకు పురస్కారం ప్రకటించిన హెూప్ స్వచ్ఛంద సంస్థకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండలం ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్న సమ్మేటివ్ 1 పరీక్షలను గురువారం జిల్లా కామన్ పరీక్షల విభాగం సెక్రటరీ కొమ్ము శ్రీను, సెక్టోరల్ ఆఫీసర్ రామచంద్రయ్య పరిశీలించారు. మండలంలోని కేజీబీవీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాద్గారుపల్లి, పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల షాబునగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకాల్వాడ, చైతన్య టెక్నో స్కూల్, ఎస్వీ మోడల్ స్కూల్, ఎస్పిఆర్ స్కూళ్లను లను సందర్శించిపరిశీలించారు. పరీక్షల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా దర్గా ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి పట్టణంలోని స్థానిక హైదరాబాద్ చౌరస్తా వద్దగల దర్గా హజ్రత్ గఫార్ ఖాద్రి పూర్తి ఉర్ఫ్ బియబాని 45వ ఉర్సు ఉత్సవాలు ప్రారంభమైనవి. ఖాజీమహల్లా నుంచి భక్తిశ్రద్ధలతో గంధం ఊరేగింపు డప్పు వాయిదాలతో, రఫాయి, ఫకీర్ విన్యాసాలతో జలీల్ పుర మీదుగా హైదరాబాద్ చౌరస్తా వరకు కొనసాగింది.దర్గా వద్ద పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి అబ్దుల్ సమీ, అఫ్జల్ బియబాని, ఎండి ఇష్తాకర్, వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ , ఇస్తియాక్ అహ్మద్, షానూర్ పాల్గొన్నారు.

బాలునాయక్ ద్వారానే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-చింతపల్లి

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ద్వారానే నియోజకవర్గంలోని అన్ని మండలాలు అభివృద్ధి జరుగుతుందని మాజీ కోఆప్షన్ నెంబర్, కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ నాయకులు రియాజ్ పాషా అన్నారు. గురువారం మండలంలోని కుర్మేడు ఎక్స్ రోడ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు ప్రభుత్వం అని చెప్పిన అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో తమ కుటుంబమే అభివృద్ధి చెందిందని, ఓడిపోయిన భ్రమలో నాయకులు ఇంకా పరిపాలనలోనే ఉన్నామని భ్రమ పడుతున్నారని పేర్కొన్నారు. అతి త్వరలోనే కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. బాలునాయక్ ద్వారానే అన్ని గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్నారు. గత మూడు దఫాలుగా దేవరకొండ నియోజకవర్గం నుండి గెలుపొంది ప్రజల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి నేనావత్ బాలునాయక్ అని, రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా మంత్రి పదవి వరిస్తుందన్నారు. రైతులకు భూమాత ద్వారా సరైన న్యాయం జరుగుతుందన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా తానున్నాంటూ ముందుకొచ్చే ఏకైక వ్యక్తి నేనావత్ బాలునాయక్ అని అన్నారు.

కొనసాగుతున్న గురుకుల జిల్లా స్థాయి క్రీడలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల గపాఠశాల ఆధ్వర్యంలో దామర చర్ల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల జిల్లా స్థాయి క్రీడలు గురువారం రెండవ రోజు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉమారాణి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు పలు జిల్లాలోని వివిధ గురుకుల పాఠశాల చెందిన విద్యార్థిని విద్యార్థులు పోటీల లో పాల్గొన్నారన్నారు. అండర్ 17 విభాగంలో వంద మీటర్ల,4ఐ100 మీటర్ల పరుగు పందెం లో దేవరకొండ గురుకుల పాఠశాల చెందిన ఎస్ ఉమ ప్రథమ స్థానంలో, అండర్- 17 400 మీటర్ల పరుగు పందులలో నల్గొండ గురుకుల పాఠశాల చెందిన ఎం ఇందు ప్రథమ స్థానం, 1500 మీటర్ల పరుగు పందెంలో భువనగిరి గురుకుల పాఠశాల చెందిన వి నవ్య నిర్మిత లు గెలుచుకున్నారని తెలిపారు. అండర్ 17 కబడ్డీ విభాగంలో దామరచర్ల - తుమ్మడం జట్లు తలపడగా దామరచర్ల జట్టు విజయం సాధించారన్నారు. .ఖో ఖో ఫైనల్ క్రీడల్లో నల్లగొండ -వలిగొండ జట్లు తలపడగ నల్గొండ జట్టు 25 పాయింట్లతో విజయం సాధించారని అన్నారు. అండర్ 17 వాలీబాల్ విభాగంలో తుదిపోరులో మద్దిరాల- చందుపట్ల జట్లు తలపడగా మద్దిరాల జట్టు గెలుపొందారని అన్నారు. .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సరిత ,పి.డి ఇందిరా రెడ్డి ,అనూష, నాగలక్ష్మి ,సరిత ,శాంతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని బొందుగుల గ్రామానికి చెందిన ముంబై కురుమ సంఘం సభ్యులు మాపు సిద్ధులు తల్లి నరసమ్మ ఇటీవల మృతి చెందగా గురువారం ముంబై కుర్మా సంఘం అధ్యక్షులు గవ్వల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ముంబై కురుమ సంఘం అధ్యక్షులు గవ్వల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను, ఆర్థిక సాయం చేస్తూ ముంబైలో ప్రత్యేక గుర్తింపు సంఘంలో పొందారు.